


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 08-08-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 286 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ఉజ్వల అధ్యాయం ముగిసింది



## అభిమానుల అశ్రునయనాల మధ్య ప్రభుత్వ లాంఛనాలతో సుష్మాకు అంత్యక్రియలు

## తీవ్ర భావోద్వేగానికి గురైన మోదీ, అద్వానీ, అమిత్ షా, సోనియా

## దేశ, విదేశీ ప్రముఖుల సంతాపం

దిల్లీ: భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ అంత్యక్రియలు ముగిశాయి. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల అశ్రు నయనాల మధ్య ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

మంగళవారం రాత్రి తీవ్ర గుండెపోటు రావడంతో దిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో కన్నుమూసిన సుష్మా స్వరాజ్ పార్థివ దేహాన్ని తొలుత ఆమె నివాసానికి తరలించారు. అనంతరం బుధవారం ఉదయం కార్యకర్తలు, నేతల సందర్శనార్థం భాజపా కేంద్ర కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కడ పలువురు కేంద్రమంత్రులు, పార్టీ నేతలు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం అభిమానులు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య దిల్లీ వీధుల్లో సుష్మా స్వరాజ్ అంతిమ యాత్ర కొనసాగింది.

అనంతరం లోధి రోడ్డులోని శ్మశానవాటికలో ప్రభుత్వ లాంఛనాలతో ఆమె పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

సుష్మాస్వరాజ్ అంతిమ సంస్కారాలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా జాతీయ అధ్యక్షుడు, పార్టీ అగ్రనేత ఎల్‌కే అద్వాణీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రవిశంకర్ ప్రసాద్, ప్రకాశ్ జావడేకర్, నితిన్ గడ్కరీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు అశోక్ గహ్లోత్, గులాం నబీ ఆజాద్, ఆనంద్ శర్మ, లోక్‌తాంత్రిక్ జనతాదళ్ నేత శరద్ యాదవ్, పలు పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు.

### దేశ, విదేశీ ప్రముఖుల సంతాపం

సుష్మా స్వరాజ్ మృతిపట్ల దేశ, విదేశీ ప్రముఖులు సంతాపం తెలిపారు. దేశం ఓ గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. భారత రాజకీయాల్లో ఒక ఉజ్వల అధ్యాయం ముగిసిందని విచారం వ్యక్తంచేశారు.

మరోవైపు, సుష్మా స్వరాజ్ మృతికి రాజ్యసభ నివాళి అర్పించింది.

### కుమార్తె, భర్త శాల్యూట్

భాజపా ప్రధాన కార్యాలయంలో ఉంచిన సుష్మా పార్థివదేహం వద్ద ఆమె భర్త స్వరాజ్ కౌశల్, కుమార్తె బన్సూరీ

తరువాయి 8లో..

### ఫవాద్ హుస్సేన్ సంతాపం

సుష్మా స్వరాజ్ మరణం పట్ల పాకిస్థాన్ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి ఫవాద్ హుస్సేన్ సంతాపం వ్యక్తం చేశారు. ట్విటర్ వేదికగా ఆమెతో వాగ్వివాదానికి దిగే అవకాశం కోల్పోతున్నానని గత అనుభవాన్ని గుర్తుచేసుకున్నారు. సుష్మాస్వరాజ్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. తను నమ్మిన సిద్ధాంతాల కోసం పోరాడే గొప్ప వ్యక్తి ఆమె అని నివాళులర్పించారు.

### దలైలామా సంతాపం



సుష్మా మృతికి ప్రముఖ బౌద్ధ మత గురువు దలైలామా సంతాపం తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రజల పట్ల సుష్మాస్వరాజ్ ఎంతో దయ, స్నేహభావంతో మెలిగే వారని కొనియాడారు.

# స్పోర్ట్స్ హబ్‌గా ఏపీ

- పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ప్రతి యూనివర్సిటీ పరిధిలో ఇంటర్నేషనల్ ట్రాక్ అభివృద్ధికి కృషి
- రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి అంతర్జాతీయ స్టేడియాలు
- క్రీడాకారుల వైద్యానికి ప్రత్యేక ఏర్పాట్లు
- త్వరలోనే రాష్ట్రంలో యూత్ ఎక్సేంజ్ పాలసీ
- విశాఖ వేదికగా టూరిజమ్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్
- పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అమరావతి: ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో రాష్ట్రంలో అంతర్జాతీయ స్టేడియాలను అభివృద్ధి చేస్తామని తద్వారా క్రీడాకారులను ప్రోత్సహిస్తామని పర్యాటక, సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని నాలుగవ బ్లాక్ లో ప్రచార విభాగంలో మంత్రి అవంతి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.... క్రీడల అభివృద్ధికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా క్రీడాకారులకు ప్రోత్సహం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖలపై సమీక్ష నిర్వహించామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు, పూర్తి అయిన, కావచ్చిన ప్రాజెక్టులపై చర్చ జరిగిందన్నారు. అదే విధంగా ఈ ఏడాది నుంచి ఏయే ప్రాజెక్టులు ముందుగా చేపట్టాలి అనే అంశంపై చర్చించామన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టి జరుగుతున్న ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాల్సి ఉంటుందని సీఎస్ సూచించినట్లు మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు.

ఆర్కియాలజీపై జరిగిన చర్చను మంత్రి ప్రస్తావిస్తూ విజయవాడలో

తరువాయి 4లో..

# నిర్లక్ష్యంచేస్తే ఉపేక్షించం



### మహిళా, శిశు సంక్షేమ మంత్రి తానేటి వనిత

అమరావతి : విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించనని మహిళా, శిశు సంక్షేమ మంత్రి తానేటి వనిత స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయి మహిళా

తరువాయి 2లో..




# నన్నపనేని రాజకుమారి రాజీనామా

## గవర్నర్ బిశ్వభూషణ్‌కు లేఖ అందజేత



అమరావతి : రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ పదవికి నన్నపనేని రాజకుమారి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌కు అందజేశారు. తెదేపా హయాంలో మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన రాజకుమారి.. ప్రభుత్వం మారింది గనక నైతికంగా తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. మూడున్నరేళ్ల తన పదవీ కాలంలో మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా చేపట్టిన కార్యక్రమాలపై గవర్నర్‌కు మూడేళ్ల వార్షిక నివేదిక అందజేసినట్టు వివరించారు. తన నివేదికను గవర్నర్ అభినందించారన్నారు. తన హయాంలో బాధిత మహిళలకు అన్ని రకాలుగా అంచగా నిలిచానన్నారు. వసతిగృహాల్లో భద్రత పెంచాల్సిన అవసరం ఉందని.. రాష్ట్రంలో కుటుంబ వ్యవస్థను పటిష్ఠ పరచాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రత్యేక హోదా ఇవ్వండి

## రాష్ట్రపతి కోవింద్‌ను కలిసిన ఏపీ సీఎం జగన్



న్యూఢిల్లీ : ఏపీ ముఖ్యమంత్రి జగన్ రెండో రోజు పర్యటన దిల్లీలో కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆయన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం జగన్‌తో పాటు ఎంపీ విజయసాయిరెడ్డి, పలువురు ఎంపీలు ఆయనతో పాటు ఉన్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని మోదీని కలిసిన సంగతి తెలిసిందే. నవరత్నాల అమలులో సహకరించాలని, ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరారు.

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ఉపరితల రవాణా శాఖ

తరువాయి 2లో..

### సుప్రీంకోర్టు జడ్జిల పెంపు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన బిల్లును రాజ్యసభ బుధవారం ఆమోదించింది. ప్రస్తుతం ఉన్న 30మంది జడ్జిల సంఖ్యను 33కు పెంచాలని ఈ బిల్లు ప్రతిపాదించింది. ఈ బిల్లును లోక్‌సభ గతంలోనే ఆమోదించింది. దీంతో సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు, 2019కి పార్లమెంటు ఆమోదం లభించింది. సాంస్కృతిక వ్యవహారాలు, పర్యాటక శాఖల మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ జలియన్‌వాలా బాగ్ నేషనల్ మెమోరియల్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. మాజీ కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ గౌరవార్థం ఈ బిల్లుపై చర్చించకుండానే ఆమోదించాలని సభను కోరారు. కానీ కాంగ్రెస్ ఈ బిల్లును తదుపరి సమావేశాలకు వాయిదా వేయాలని పట్టుబట్టింది.



# సామాజిక తనిఖీ అంశంపై ప్రజావేదిక



ఉపాధి పనుల సామాజిక తనిఖీ నివేధికలపై చర్చిస్తున్న అడిషినల్ పి.డి. మల్లిఖార్జున్

చోడవరం : స్థానిక మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ అంశంపై బుధవారం ప్రజా వేధిక కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఆర్ఇజిఎస్ అడిషినల్ పి.డి, మళ్ళిఖార్జునరావు, క్లస్టర్ ఏ.పిడీ జెర్రిపోతుల మణికుమార్, విజిలెన్సు అధికారిణి చంద్రకళ, ఎస్.ఆర్.పి, చంక్రళ తదితరుల సమక్షంలో సామాజిక తనిఖీ నివేది కలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పిడీవో జి.వి.చిట్టి రాజు, ప్రస్తుతపెం.పీడీవో దుర్గా శ్యామ్ సుందర్, ఎన్ఆర్ఈజిఎస్ ఏపివో గోవిందరావు, ఇతర శాఖల అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 13న జెఎన్‌టియుకెకు మంత్రి సురేష్ రాక

కాకినాడ : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టియుకె)ను రాష్ట్ర విద్యాశాఖామాత్యులు డా.ఏ.సురేష్ ఈనెల13న సందర్శించనున్నట్లు ఉపకులపతి ప్రొ.ఎం.రామ లింగరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డా.ఏ.సురేష్ యూనివర్శిటీలోని ఇంక్యుబేషన్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలోని ల్యాబ్‌లను, ఎగ్జామినేషన్ సెక్షన్‌లోని పలు విభాగాలను, హాస్టల్ భవనాలైన నివేదిత, నాగావళి, నటరాజ వసతి గృహాలను ప్రారంభిస్తారన్నారు.అనంతరం మంత్రి డా.ఏ.సురేష్ యూనివర్శిటీలోని మౌలిక సదుపాయాలను, వసతి గృహాల సదుపాయాలను, గ్రీనరీని పరిశీలించి అధ్యాపకులు, విద్యార్థులతో నిర్వహించే సమీక్షలో పాల్గొంటారన్నారు.

## సుష్మాస్వరాజ్ మృతికి నివాళులు

భీమునిపట్నం: మాజీ విదేశాంగ శాఖ మంత్రి, బి.జే.పి సినియేర్ నేత సుష్మాస్వరాజ్ మృతి కి భీమిలి బి.జే.పి.నాయుకులు ఘనంగా నివాళులర్పించారు. భీమిలి బిజేపి ఇన్ చార్జ్ కోరాడ. అప్పారావు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గొప్పనాయుకు రాలని,ఆమె విదేశాంగ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో ఆమె వ్యవహరించిన తీరు ప్రపంచ దేశాల మెప్పును పొందారని , విదేశాలలో వివిద కారణాలతో చిక్కుకున్నఎందరో భారతీయుల సమస్యలను పరిస్కరించారని అన్నారు.

ఆమె మృతి భారతీయ జనతా పార్టీ కి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల బిజేపి అద్యక్షులు శ్రీదర్, భీమిలి డివిజన్ నాయుకులు సత్తరపు. వాయునందరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్ల రెండవ బ్యాచ్ శిక్షణా తరగతులు ప్రారంభం

### వాలంటీర్ల శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్‌నాయుడు



సబ్బవరం : ప్రభుత్వం ఇచ్చే నవరత్న పథకాలు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వాలంటీర్లు పనిచేయాలని ఎంపిడిఓ రమేష్‌నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం రెండవ బ్యాచ్ శిక్షణా తరగతుల్లో అయ్యన్నపాలెం, ఎల్లుప్పి, బొదివలస, గుల్లేపల్లి, మల్లునాయుడుపాలెం, మొగలిపురం, అంతకాపల్లి, అసకపల్లి మొత్తం 123 మందికి శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణా తరగతుల్లో ఎంపిడిఓ రమేష్‌నాయుడు పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడంతో పాటు అర్హులైన వారికి పథకాలు అందేలా చేయవల్సిన భాద్యత గ్రామ వాలంటీర్లదే నన్నారు.

ఈ శిక్షణా తరగతులు అనం తరం ఈ నెల 15వ తేదీ గ్రామ పంచా యితీల్లో విధుల్లో చేరుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాల నాధికారి షేక్.బాబూ రావు, రిసోర్స్‌పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విధులలోకి తీసుకోవాలంటూ షుగర్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికుల నిరసన



షుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

చోడవరం : మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధులలలోకి తీసుకోవాలని బుధవారం ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద నిరసన చేపట్టారు. గత ఏడాది జూలై 15 నాటికే కాంట్రాక్టు కార్మి కులను సీరియల్ ప్రకారం విధులలోకి తీసు కోవడం జరిగిందని, ఈ ఏడాది ఇంత వరకు 16 మందినే విధులలోకి తీసుకున్నారని, ఆగష్టు నెల వచ్చినా యాజమాన్యం కార్మికులను విధులలోకి తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దా కాలానికి పైగా ఫ్యాక్టరీనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నామని, కార్మికులను ఎప్పుడు విధుల లోకి తీసుకుంటారో అయోమయ పరిస్థితి నెల కొందని, ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను విధులలోకి తీసుకో వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అట్టా ప్రసాద్, ఆళ్ళ రామ కృష్ణ, కె.తాతబాబు, సత్తిబాబు, పాల్గొన్నారు.

## బాలబాలికలకు వివిధ అంశాల్లో పోటీలు

విజయనగరం : జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా బాలబాలికలు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని బాల కేంద్రం సూపరిం టెండెంట్ బుర్రా శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 11వ తేదీన సంస్కృత కాలేజీలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. జూనియర్స్ విభాగం 1 నుంచి 7వ తరగతి , సీనియర్ విభాగం 8వ తరగతి నుంచి ఇంటర్ వరకు కేటగిరిగా ఉంటుందన్నారు. పాటలు, శాస్త్రీయ సంగీతం, సీనియర్స్‌కు కర్నాటక గాత్ర సంగీతం, ఆదితాళం వర్ణం మొదటి కాలం, తిశ్రగతి పైకాలం, కీర్తన, కృతి రాగాలాపన, స్వరకల్పనతో, చిత్రలేఖనం సీనియర్స్‌కు జలసంరక్షణ-వనసంరక్షణ, అంశంపై 1.30 కాలవ్యవధిలో పూర్తిచేయా లన్నారు. వివరాలకు జిల్లా బాల కేంద్రం, సంస్కృత ఉన్నత పాఠశాల, స్టేడియం రోడ్, మైబైల్: 9441 572195 చిరునామాకు సంప్రదించవచ్చని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రత్యేక హోదా ఇవ్వండి

మంత్రి నితిన్ గడ్కరీతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన నిధులపై చర్చించారు. దాదాపు గంటపాటు సమావేశం కొనసాగింది. సమావేశానంతరం గడ్కరీ సీఎం జగన్‌కు వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి జగన్‌తో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు విజయసాయి రెడ్డి, మిథున్‌రెడ్డి, బాలశౌరి, రఘురామకృష్ణంరాజు, సురేష్, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణంబాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రమేష్ బాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అంతకు ముందు సీఎం జగన్ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో భేటీ అయ్యారు.

కాగా, మంగళవారం ఢిల్లీ వెళ్లిన వైఎస్ జగన్.. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వడంతోపాటు రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం 13వ షెడ్యూలులో పొందుపరిచిన హామీలన్నీ నెరవేర్చాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరిన విషయం తెలిసిందే. పార్లమెంటులోని ప్రధాని కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 4.35 గంటల నుంచి 5.20 వరకు 45 నిమిషాల పాటు ముఖ్యమంత్రి జగన్ ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై ముఖ్యమంత్రి ప్రధానికి వినతిపత్రం సమర్పించారు.

కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రాభివృద్ధికి కావాల్సిన, విభజన చట్టాన్ని అనుసరించి రాష్ట్రానికి రావాల్సిన నిధుల అంశం ఈ భేటీలో చర్చకు రానున్నట్టు సమాచారం. ఇక రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం ప్రధాని మోదీని కలిసిన సీఎం జగన్, బుధవారం మధ్యాహ్నం కేంద్ర ఉపరితల, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయిన సంగతి తెలిసిందే. విభజన చట్టంలో ఏపీకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని వైఎస్ జగన్ వారి దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను సీఎం కలిశారు.

## నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించం

శిశు సంక్షేమశాఖ సమీక్షా సమావేశం బుధవారం అమరావతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తానేటి వనిత, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. విధుల్లో ఉన్న ఉద్యోగులు నిర్లిప్తత విడాలని, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పిలుపునిచ్చారు. అందరం కలిసి సమిష్టిగా పనిచేస్తేనే ఫలితాలలు సాధించగలుగుతామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతి రహిత సమాజానికి కృషిచేస్తున్నారని, దానికనుగుణంగా ప్రతి ఒక్కరూ స్నేహపూర్వక విధానంలో పనిచేయాలని కోరారు. మనది అనే భావన ఉంటేనే ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలమని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని, దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సి ఉందని తెలిపారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో కొంతమంది సిబ్బందిని క్షేత్రస్థాయిలోని వారు వేధింపులకు గురిచేస్తున్నారనే వార్త తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని ఉపేక్షించనని హెచ్చరించారు. మహిళలు, శిశు సంక్షేమం కోసం కృషిచేసే శాఖ తమదని పునరుద్ఘాటించారు. సమన్వయ శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. పౌష్టికాహార ఆవశ్యకతను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పనితీరు మెరుగుపర్చుకొని, పలువురికి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.

## మహిళలు హాయిగా జీవనం సాగించాలంటే ఇన్‌హేలర్లు వాడేందుకు సిగ్గు పడవద్దు

విశాఖపట్నం : ఇన్ హేలర్లు వాడటమే ఆస్తమా రోగులకు భద్రత అని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ప్రత్యేకించి మహిళలు గర్భం దాల్చినప్పుడు తప్పనిసరిగా ఇన్ హేలర్లు వాడాలని, ఆస్తమా వ్యాధికి సరైన చికిత్స పొందకుంటే ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆస్తమా సోకిన మహిళలు గర్భవతులుగా ఉన్నప్పుడు, నెలసరి సమయం లోనూ, మెనోపాజ్ వేళ హాయిగా శ్వాస పీల్చుకునేందుకు ఇన్ హేలర్లు వాడాలని వైద్య నిపుణులు సలహా ఇస్తున్నారు. ఆస్తమా వ్యాధి మహిళలకు అదనపు సవాల్‌గా పరిణమిస్తుంది. మహిళల్లో హార్మోన్లు తరుచుగా మారుతున్నప్పుడు వారి శ్వాసపై ప్రభావం పడుతుంది. ప్రత్యేకించి గర్భవతులుగా ఉన్నప్పుడు ఇబ్బంది కర పరిస్థితులు తలెత్తుతాయి. గర్భవతుల ఊపిరితిత్తులపై అత్యంత సామాన్యంగా ప్రభావం చూపే వ్యాధి ఆస్తమా, తల్లులు కావాలని కోరుకునే వారికి 8 శాతం మంది వరకు ఇది ఒక సమస్యగా పరిణమిస్తుంది. ఆస్తమా వ్యాధితో బాధపడుతూ గర్భం దాల్చిన మహిళలు దాని వల్ల తమ ఆరోగ్యం, కడుపులో ఉన్న శిశువు పెరుగుదల గురించి ఆందోళన చెందుతూ ఉంటారు.

# విశాఖలో సంచలన దోపిడీ

- పట్టపగలే క్యాషియర్‌ను వెంబడించారు
- రూ. 20 లక్షలు ఎత్తుకెళ్లిన వైనం
- రంగంలోకి దిగిన సీపీ ఆర్కే మీనా



విశాఖ సిటీ: గాజువాకలో పట్టపగలే భారీ దోపిడీ జరిగింది. కంపెనీకి చెందిన నగదును బ్యాంకులో జమ చేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని వెంబడించి రూ.20లక్షలు దోచుకెళ్లిన ఘటన విశాఖ నగరంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. బుధవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో పోర్టు రోడ్డులో శ్రీనివాస్ అనే వ్యక్తి తన కంపెనీకి చెందిన నగదుతో బైక్‌పై వెళుతుండగా.. కొందరు దుండగులు ఆయన్ను వెంబడించారు. నిర్జన ప్రదేశం రాగానే అతడిపై దాడిచేసి గాయపరిచి నగదుతో అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఏమీ చేయలేక బాధితుడు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు.

గాజువాక పారిశ్రామిక ప్రాంతంలోని సిరి ట్రాన్స్‌పోర్టులో క్యాషియర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ నెల్లూరు వాసి. బెంగళూరుకు కంపెనీ పనిపై వెళ్లి నిన్న నగరానికి చేరుకున్న శ్రీనివాస్ రూ.19 లక్షల నగదు తీసుకుని వచ్చాడు. గాజువాక ఎస్‌బీఐ నుంచి మరో రూ.లక్ష డ్రా చేశాడు. ఆ నగదును తన స్కూటీ డిక్కీలో ఉంచాడు. దువ్వాడ వద్ద సినర్జీ కంపెనీకి విశాఖ నగరంలో ఉన్న కార్యాలయంలో ఈ నగదు చెల్లించేందుకు స్కూటీపై వెళ్తున్న సమయంలోనే ఈ ఘటన జరిగినట్టు బాధితుడు పేర్కొన్నాడు.

***పక్కా నిఘాతోనే..***

శ్రీనివాస్‌పై నిఘా ఉంచి ఆయన్ను వెంబడించిన ఇద్దరు దుండగులు.. పోర్టు రోడ్డులోని జన సంచారం తక్కువగా ఉన్న ప్రాంతంలోకి రాగానే శ్రీనివాస్ బండిని ఆపారు. అతడిని కత్తితో బెదిరించి స్కూటీ డిక్కీ తాళాలను లాక్కున్నారు. ముగ్గురి మధ్య కాసేపు పెనుగులాట జరిగింది. శ్రీనివాస్‌పై అగంతకులు పిడిగుద్దులతో దాడి చేశారు. అనంతరం డిక్కీని తెరిచి రూ.20 లక్షల నగదును పట్టుకుని వారు నగరంవైపు వెళ్లే రోడ్డులో పరారైనట్టు బాధితుడు పోలీసులకు తెలిపాడు.

***ఆగంతకులిద్దరూ 25ఏళ్ల లోపేవారే..***

దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ ప్రారంభించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆర్కే మీనా సహా ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. హార్బర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసిన పోలీసులు బాధితుడు శ్రీనివాస్‌ను విచారిస్తున్నారు. చోరీకి పాల్పడిన దుండగులిద్దరూ 25 ఏళ్ల లోపుగా ఉన్న యువకులన్న సమాచారం తప్ప వారు ఏ బైక్ మీద వచ్చారన్నది తాను పరిశీలించలేదని శ్రీనివాస్ చెబుతున్నాడు. ఇందులో ఎవరి పాత్ర ఉందన్న అంశంపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రీవెన్స్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చండి

## జిల్లా ఎస్పీ బాబూజీ



విశాఖ రూరల్: జిల్లా పరిధిలో జరుగుతున్న స్పందన (పబ్లిక్ గ్రీవిన్స్) ఫిర్యాదుల విషయంలో పోలీసు అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని, సత్వర పరిష్కారం ఆయ్యే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అందరూ పనిచేయాలని విశాఖ జిల్లా ఎస్.పి., అట్టాడ బాబూజీ పేర్కొన్నారు. బుధవారం తమ కార్యాలయములో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి., బాబూజీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్‌పై దృష్టిపెట్టాలని వీటివలన నేరాల శాతం తగ్గేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి పోలీసు స్టేషన్లలో పరిధిలో ఉండే నేర ప్రవృత్తిగల మరియు మీటర్ల పై గట్టి నిఘా ఉంచాలని అవసరమైతే అనుమానితులపై షీట్లను తెరవాలని అదేశాలు జారీ చేశారు. ఫిన్స్ (ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్కింగ్ సిస్టమ్) గస్తీ పోలీసులకు ఇచ్చి రాత్రి మరియు పగల బీట్‌ల యందు ఖచ్చితంగా వినియోగించాలని అన్నారు. గంజాయి రవాణా అరికట్టేందుకు ప్రస్తుతం ఉపయోగించుచున్న జాగిలాలతో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సోషల్ మీడియా విషయంలో అధికారులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికు సూచనలు ఇవ్వాలని అన్నారు.

ఈ నెలవారీ సమీక్షలో జిల్లా ఎస్.పి., ఇచ్చే స్ఫూర్తి నగదు బహుమతిని జూలై నెలకు గాను ఎ.ఎస్.వి.ఎస్. రామకృష్ణ ఎస్.ఐ., కశింకోట అందుకున్నారు. 22 కేసులు అక్రమ ఇసుక రవాణా, 06 గుట్కా కేసులు, 02 పేకాట కేసులు, 02 బెల్టుషాపులపై కేసులు నమోదు చేశారు. మొత్తం 32 ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేసినందుకు స్ఫూర్తి నగదు బహుమతిని అందుకున్నారు.

ఈ కార్యక్రమములో అదనపు ఎస్.పి, (పరిపాలన) అజిత వేజెండ్ల, అడిషినల్ ఎస్.పి. క్రైమ్స్ బి.అచ్యుతరావు, పాడేరు డీఎస్పీ డా. వి.బి. రాజ్ కమల్, అనకాపల్లి డీఎస్పీ కె.శ్రావణి, డి.ఎస్.పి. అప్పలనాయుడు, డి.ఎస్.పి. పి.ఎస్ కె.కుమారస్వామి, సి.సి.ఎస్ డి.ఎస్.పి. ఎ.వి.రమణ, ఎల్.రాజేశ్వరరావు, ఆర్.పి.ఎల్.ఎస్. కుమార్, సి.హెచ్. ప్రసాద్, జి.వి.రమణ, ఎల్.రేవతమ్మ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కులపై బీజేపీ దాడులను నిరసిస్తూ ఆందోళన




నర్సీపట్నం : రాజ్యాంగాన్ని ఉల్లంఘించి కాశ్మీర్ ప్రజల హక్కులపై బిజెపి దాడులు నిరశిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డి.సత్తిబాబు, ఎ.రాజు మాట్లాడుతూ ఉగ్రవాదం నిర్మూలన పేరుతో ఆర్ఎస్ఎస్ హిందుత్వ అజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందన్నారు. కాశ్మీర్ వెనుకపాటు ఉగ్రవాదం నిర్మూలించడానికే 370, 36(ఎ)ను రద్దు చేయడం మంచిదే అనుకుంటే అక్కడ ప్రజలకు కనీసం రాష్ట్రపతికి తెలియ జేయకుండా మాజీ ముఖ్యమంత్రులను, ప్రజాప్రతినిధులను ముందస్తు నిర్బంధించడం దేనికని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో మతకల్లోలం సృష్టించడాన్ని బిజెపి ఎప్పటి నుండో కుట్ర పన్నిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ నాయకులు కెవి సూర్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన యంవి యాక్ట్
# సవరణ బిల్లు రద్దు చేయాలి



విశాఖపట్నం: మన దేశంలో రోడ్డు రవాణా రంగం గతంలో ఎన్నడూ ఎరుగని సంక్షోభ పరిస్థితులలోకి నెట్టబడుతున్నది. దీంతో రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు, చిన్నపాటి యజమానులు తమ ఉపాధిని కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) ప్రధాన కార్యదర్శి జి అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విదేశీ కంపెనీలకు లాభాలను చేకూర్చిపెట్టే ఈ నూతన సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం జగదాంబ వద్దగల సిఐటియు కార్యాలయంలో సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్ వెహికల్ చట్ట సవరణ బిల్లును జులై నెలలో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. దీని ఫలితంగా ఆటో, టాక్సీ, లారీలు నడుపుకునే ఒకటి రెండు వాహనాలున్న యజమాని డ్రైవర్లు ఉపాధి కోల్పోతారు. రవాణా రంగాన్ని అభివృద్ధి చేయాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడిచేస్తున్నాయి. లైసెన్స్, రెన్యువల్, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ ఫీజులను, వాహనాల ఇన్సురెన్స్ ప్రీమియం రేట్లను భారీగా పెంచాయి. కేసులు, జరిమానాలు తీవ్రతరం చేసాయి. పార్కింగ్ స్థలాలు కేటాయించడం లేదు. కార్మికుల కష్టాలు, సంక్షేమం పట్టించుకోవడం లేదు. రవాణరంగంలో ఉన్న కార్మికులు, యజమానులు ఐక్యంగా పోరాడి ఈ బిల్లును త్రిప్పికొట్టాలి.

ఈ కార్యక్రమానికి ఎఐఆర్‌టి డబ్ల్యుఎఫ్ ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యులు డి.అప్పరాజు, ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యవర్శి జి.అప్పలరాజు, విశాఖ ఆన్‌లైన్ క్యాబ్స్ నాయకుల శ్రీరాములు, సిఐటియు నగర అధ్యక్షుడు ఆర్.కె.ఎస్.వి. కుమార్, విశాఖ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. పోర్టు స్టీవ్‌డోర్ & మోటార్ ట్రాన్స్ పోర్టు యూనియన్ నాయకులు బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణకు వచ్చిన కానిస్టేబుల్ అదృశ్యం



భీమునిపట్నం: గ్రేహౌండ్స్‌లో శిక్షణకు వచ్చిన సి.ఆర్ . పి. ఎఫ్ 234 బెటా లియన్ కు చెందిన . బి శివశంకర్ ( 27 ) అనే కానిస్టేబుల్ ఈ నెల నాలుగు న అద ృశ్య మైనట్టు బెటాలియన్ ఇన్స్పెక్టర్ పి.లోగు భీమిలీ పోలీసు లకు పిర్యాదు చేశారు. చిత్తూరు జిల్లా పల మనేరు పోలీస్ స్టేషన్ పరిధి మండపేట కు చెందిన శివకుమార్ ఈ నెల ఒకటి న ఆరు మాసాల శిక్షణకు గ్రేహౌండ్స్ కు వచ్చాడు నాలుగున అవుటింగ్ వెళ్ళిన శివకుమార్ తిరిగి రాకపోవడంతో భీమిలి పోలీసులకు పిర్యాదు చేశారు. భీమిలి ఎస్ ఐ రాంబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

భీమునిపట్నం: తగరపువలస పరిసర ప్రాంతప్రజల సౌకర్యార్ధం చిట్టివలస వెల్ఫర్ సెంటర్‌లో ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం జరిగింది. ఇందులో గుండె వైద్య నిపుణులు, వెన్నుముక మరియు నరముల వైద్య నిపుణులు, కీళ్ళు మరియు ఎముకలు వైద్య నిపుణులు, మూత్ర కోశ వ్యాధుల , స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ వైద్య శిభిరంలో సుమారు 380 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది మరియు సుమారు 150 మందికి బ్లడ్ షుగర్, బి పి , ఈ సి జీ పరీక్షలు చేయడం జరిగింది దీనిలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. బి.ఎస్ క్రిష్ణమ్మ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వేట నిషేధ సమయంలో
# మత్స్యకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి
### టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు



భీమునిపట్నం: భీమిలి డివిజన్ టి డి పి అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు పడుతున్న దృష్ట్యా సముద్రంలోకి వేటకు వెళ్ళొద్దని వాతావరణ శాఖ వారు హెచ్చరించిన సందర్భంగా మత్స్యకారులను ఆదుకోవాలని సూచించారు. వేటకు వెళ్లుటకు సరైన వాతావరణం లేనందున ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని, అదేవిధంగా వర్షాలు పడిన దగ్గరనుండి సుమారుగా 10 రోజుల నుండి రోజువారీ కూలీలు కూడా పనులకు వెళ్లకుండా ఉన్న ద ృష్ట్యా వీరిని కూడా ఆదుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో వరదలు, వర్షాలు పడేటప్పుడు రైతులను, కూలీలను, మత్స్యకారులను ఆదుకోవడానికి అక్కడ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో ఇక్కడ కూడా వీరిని నిత్యావసర వస్తువులు, ఇచ్చి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా ఏప్రిల్ 15 నుండి జూన్ 15 వరకు రెండు నెలలు వేటకు వెళ్లకుండా ఉండాలని దీనిని మత్స్యకారులు లీవ్ పీరియడ్ గా ప్రకటించిందనీ అన్నారు. అప్పటినుండి ప్రభుత్వం ఒక్కొక్క మత్స్యకారునికి రూ. 4,000 చొప్పున ఇస్తుందనీ, అయితే కొత్తగా వచ్చిన ప్రభుత్వం వేట నిషేధ సమయానికి ఒక్కొక్కరికి రూ. 10,000 ఇస్తానని ప్రకటించారనీ చెప్పారు. ఇంతవరకు గతంలో ఇచ్చిన డబ్బులు గాని కొత్తగా ప్రభుత్వం ప్రకటించిన డబ్బులు ఏవి కూడా ఇవ్వకుండా ప్రభుత్వం తాత్కారం చేస్తుందనీ అన్నారు. ప్రస్తుతం తుపాను కారణంగా వేటకు వెళ్లకుండా మత్స్యకారులు ఉన్నందున ఇలాంటి సమయంలో అయినా వేట నిషేధంకి సంబందించిన నిధులు విడుదల చేయాలని గంటా నూకరాజు డిమాండ్ చేసారు. వర్షాలు ఎక్కువగా పడుతున్నందున అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతీ వార్డులో శానిటేషన్ వ ృద్ధి చేయడం, మంచినీటి భావులలో క్లోరినేషన్ వేయాలని అలాగే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడా లని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, గిడుతూరి శ్రీనివాసరావు, ఊళ్ళ దుర్గారావు, కంచెర్ల కామేష్, అప్పికొండ నూకరాజు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, దాసరి వెంకటేష్, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నా రు.

## వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా రుణాల కోసం నమోదు చేసుకోవాలి

భీమునిపట్నం: వైయస్ఆర్ ఉచిత పంటల భీమా కింద వరిపంటకు బ్యాంక్‌ల నుంచి రుణాలు తీసుకోని రైతులు ఈ నెల 21 లోగా నమోదు చేసుకోవాలని భీమిలి వ్యవ సాయ శాఖ అధికారిణి సి హెచ్ సంధ్యా రత్న ప్రభ తెలిపారు. భీమిలి మండలం దాక మర్రి లో రైతులకు అవగాహన కల్పించారు.ఒక పాస్ పోర్ట్ ఫోటో,ఆధార్ కార్డ్ ,బ్యాంక్ పాస్ బుక్ ,పట్టాదారు పాసు బుక్ తీసుకొని మా దగ్గరికి వస్తే సాగు ద ృవీ కరణ పత్రం ఇస్తామన్నారు.దాన్ని తీసుకొని మేసేవా కేంద్రం లో ఒక్క రూపాయి చెల్లిస్తే పంటలకు నష్టం వేస్తే భద్రత పొంద వచ్చని ఆమె చెప్పారు.

## భీమిలి సిఐ కి బదిలీ

భీమునిపట్నం: భీమిలి పోలీస్ స్టేషన్‌లో సిఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం వెంకటనారాయణ వి అర్ రేంజ్ కి వెళ్ళారు .అతని స్థానంలో. రేంజ్ నుంచి జి శ్రీనివాస్ ఇక్కడ కు వచ్చారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడుగా వీర్రాజు

భీమునిపట్నం: భీమిలి మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నూతన అద్యక్షుడు గా కాపులుప్పాడ విఆర్వో మంత్రి ప్రగడ. వీర్రాజు (గోపి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గల వి ఆర్ ఓ సంఘం భవనం లో విఆర్వో ల విశాఖ డివిజన్ అద్యక్షుడు పి.వి. అప్పారావు అద్యక్షతన ఎన్నికలు జరిగాయి.సంఘం ప్రదాన కార్యదర్శిగా తగరపువలస విఆర్వో జి అప్పలరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్బంగా ఆధ్యక్షుడు వీర్రాజు మాట్లాడుతూ మండలంలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు విఆర్వోలు అందరూ క ృషి చేస్తున్నారని అలాగే సంఘం బలోపేతంకు వీఆర్వో సభ్యుల సమస్యల పరిష్కారానికి తాను చిత్తశుద్ధి తో క ృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశం లో విఆర్వోలు కాగుపాటి శ్రీనివాసరావు (మూలకుద్దు), ఎల్ అప్పారావు, భి.శ్రీనివాసరావు,ఎం హిమభిందు, వై.వి.పుష్పలత, భి.రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా ముస్లిం నూర్ బాషా
# దూదేకుల కుల సంఘం అధ్యక్షునిగా షేక్ బాబ్జి




కంచరపాలెం: విశాఖ జిల్లా ముస్లిం నూర్ బాషా దూదేకుల మరియు లబ్ధప్ కుల సంఘం అధ్యక్షునిగా షేక్ .బాబ్జి నియమితులయ్యారు . ఈమేరకు బుదవారం ఉదయం క ృష్ణ జిల్లా కె .ఎం . పంక్షన్ హాల్ , కబేళా విజయవాడ టౌన్ వద్ద జరిగిన దూదేకుల కుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అద్యక్షుడు ఎస్ .ఎస్ బాజీ ఆయనకి నియామక పత్రం అందజేశారు .

ఈ సందర్బంగా షేక్ బాబ్జి ముస్లిం నూర్ బాషా దూదేకుల కుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని దూదేకుల అబివ ృద్ధి సంక్షేమానికి కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలను ముస్లిం వెనుకబడిన నిరు పేద ప్రజలకు అందేవిధంగా చూస్తానని అన్నారు . దూదేకుల ప్రజల సమస్యలపై పోరాడి వారి సమస్యలను సంబందిత అధికారుల ద ృష్టి కి తీసుకు వెళ్ళి, సమస్య పరిష్కార దిశగా క ృషి చేస్తానని తెలిపారు . కార్యక్రమంలో మహమ్మద్ కరీం , షేక్ బాషా పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గున్నారు .

# వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలి

నర్సీపట్నం : వాలంటీర్లు బాధ్యతగా పని చేయాలని నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి అన్నారు. బుధవారం నర్సీపట్నం మెప్మా కార్యాలయంలో నర్సీపట్నం మున్సిపాలిటీలో ఎంపికైన వాలంటీర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాంటి వారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు.

కావున బాధ్యతగా పని చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగ రీత్యా విధులకు వెళ్లేవారు
# తమ ఇంటిపై నిఘా పెట్టాలి

- ఖాళీగా వున్న ఇంటిపైనే దొంగల టార్గెట్
- అనుమానితులు సంచరిస్తే సమాచారమందించండి
- ఎయిర్ పోర్ట్ క్రైం ఎస్.ఐ అలమండ మన్మధరావు



కంచరపాలెం: ఉద్యోగ రిత్యా విధులకు వెళ్లే భార్యాభర్తలు తమ ఇంటిపై నిఘా పెట్టాలని ఎయిర్ పోర్ట్ క్రైం ఎస్ .ఐ అలమండ మన్మధరావు పెర్కొన్నారు . ఈమేరకు బుదవారం ఉదయం విలేకర్ల సమావేశంలో మాట్లాడిన ఆయన ముఖ్యంగా పెందుర్తి , బీమిలి , అనకాపల్లి తదితర ప్రాంతల్లో ఇంటువంటి ఘటనలు అధికమయ్యాయని గుర్తు చేశారు . ఖాళీగా వున్న ఇంటిపైనే దొంగలు టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు . ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు వుంచవద్దని , అవసరానికి మించి నగదు ఇంట్లో వుంచవద్దని ఈసందర్బంగా ఆయన తెలియజేశారు. ఇంట్లో వున్న విలువైన అభరణాలు బ్యాంక్ లాకర్‌లో మాత్రమే ఉంచడం ఉత్తమమన్నారు . విధులకు వెళ్ళే సమయంలో ఇంటి సమీపంలో నివాసితులకు , సమీప బంధువులకు సమాచారమివ్వాలని లేని పక్షంలో ఇంట్లో ఒక వ్యక్తి వుండే విదంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .గ్రామల్లో ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారాల పెరుతో వచ్చే వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారిపై ఎటువంటి అనుమానం కలిగినా తక్షణం తమకు సమాచారమందించాలని తెలియజేశారు . అదే విదంగా ప్రతీ ఒక్కరూ బాద్యతగా బావించి సి.సి కెమెరాలు అమర్చుకోవడం వలన నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను త్వరగా గుర్తించే ఆస్కారముంటుందని అన్నారు .తాము నిత్యం గస్తీని ముమ్మరం చేస్తామని అన్నారు .

# సమన్వయంగా పని చేద్దాం.. గ్రేటర్ సాధిద్దాం..

- సమిష్టి కృషితోనే సత్ఫలితాలు సాధ్యం
- గత వైఫల్యాలను మరిచి విజయాలకు బాట వేద్దాం
- పశ్చిమనేతలు, కీలక కార్యకర్తలతో డా.మళ్ల విజయప్రసాద్ సమావేశం



విశాఖ సిటీ: సమిష్టి కృషితోనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వ యకర్త డాక్టర్ మళ్ల విజయప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం పార్టీ నగర కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కీలకనేతలు, వార్డు అధ్యక్షులు, క్రియాశీలక కార్యకర్తలతో ఆయన ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న గ్రేటర్ ఎన్నికల్లో వైసీపీ విజయ దుంధుభి మ్రోగించేందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. మరో రెండు, మూడు నెలల్లో జీవీఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా ఆశావహులంతా అయా వార్డుల్లో పార్టీ క్యాడర్‌ని బలోపేతం చెయ్యాలని సూచించారు. గత వైఫల్యాలను గుర్తుంచుకుని విజయాలకు మార్గాలను సుగమం చెయ్యాలని విజయప్రసాద్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గడిచిన ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో తనకు ఎదురయిన అనుభవాన్ని ఎవ్వరూ మరిచి పోరాదన్నారు. పార్టీకి ప్రజల్లో గట్టి ఫాలోకయింగ్ ఉండి, సమర్ధవంతమైన వార్డు స్థాయి నాయకులుండి కూడా అపజయాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఈ తరహా పరిస్థితి పునరావృతం కాకుండా పార్టీ నిర్దేశించిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందేలా, పథకాలు అమలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. గతప్రభుత్వం అంతా అరచేతిలో వైకుంఠం చూపించిందని, రాష్ట్ర ఖజానా ఖాళీ చేసారని ఆరోపించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా జగన్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేరుస్తున్నారని, నవరత్నాలు అమలు చేసి పేద,బడుగు, బలహీనవర్గాలకు ఆశాజ్యోతీగా వెలుగొందుతున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న ఈ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల పక్షాన నిలిచి మెరుగైన సమాజానికి పాటుపడాలన్నారు. తద్వారా ప్రజల విశ్వసనీయతను చూరగొనాలని పిలుపునిచ్చారు.

పార్లమెంట్ కార్యనిర్వాహక అధ్యక్షుడు బేహార్ భాస్కర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గానికి సమన్వయకర్తగా ఉన్న మళ్ల విజయప్రసాద్ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వారని, ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి అని, గతంలో ఇదే నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పని చేసి పలువురి ప్రశంసలను అందుకున్నారని, ఇలాంటి సీనియర్ నాయకుని సారథ్యంలో పార్టీ కోసం పని చేయడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రధానంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి కలలు సాకారం చేయాలంటే నవరత్నాలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలముంగిటకు తీసుకువెళ్లి ప్రచారం గావించాలన్నారు. ప్రధానంగా ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలతో పాటు అమ్మ ఒడి, కిడ్నీ రోగులకు డయాలసిస్ చేయించుకునేందుకు రూ. 10 వేలు ఆర్థిక సహకారంగా అందించే అంశాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. వార్డులలో ప్రతీ ఒక్కరూ తిరుగుతూ ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ అదనపు కార్యదర్శి పిళ్ళ కన్నబాబు, నగర పార్టీ అనుబంధ విభాగం అధ్యక్షుడు కలిందండీ బద్రీనాద్ , ఆల్ఫా కృష్ణ , బాకీ శ్యామ కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దాడి సత్యనారాయణ, గళ్ళ శ్రీనివాస , జియ్యనీ శ్రీధర్ , వార్డు పార్టీ అధ్యక్షులు పైడి రత్నాకర్, మురు వాని నానిజీ, ఆడారి శ్రీను, జి నాగేశ్వర్ రావు , జి కృష్ణ , పి.సురేష్ యాదవ్, జి.వి.ఎస్.ఎన్ రాజు, దొడ్డి కిరణ్, చుక్క ప్రసాద్ రెడ్డి, గొర్ల అప్పల స్వామి నాయుడు, పార్టీ ముఖ్య నాయుకులు, పొట్టి మూర్తి, పుడి మల్లేష్, నమ్మి అప్పలరాజు, అంగ రామ ప్రసాద్, శ్రీదేవి వర్మ, మళ్ళ ధనలత, సుందర్, నూక రెడ్డి మరియు పశ్చిమ నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానిస్తున్న నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్. మళ్ల విజయప్రసాద్, బెహరా భాస్కరరావు

## శాస్త్రోక్తంగా స్వాతినక్షత్ర హోమం



సింహాచలం: సింహగిరికొండపై వేంచేసియున్న సింహాద్రి నాధుని ఆలయంలో బుధవారం స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీనృసింహ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. తొలుత చక్రపెరుమాళ్ స్వామి విశేష పూజలు నిర్వహించారు. అగ్నిమథనం, హోమగుండ ప్రదక్షిణం చేశారు. అనంతరం యజ్ఞభగవానుడికి పూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని అప్పన్న స్వామికి వేకువజామున పూజాదికాలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తులను యాగశాలలో అధిష్ఠింపచేసి విష్వక్సేన, పుణ్యాహవచనం పూజలు జరిపారు. అనంతరం నృసింహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు యజ్ఞ ప్రసాదం అందచేశారు. భక్తులకు యజ్ఞప్రసాదం అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

## నేడు వైద్య సేవలు బంద్

నర్సీపట్నం : నేషనల్ మెడికల్ కమిషనర్(ఎన్ఎంసి) బిల్లుకు నిరసనగా ఈ నెల 8న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రకాల వైద్య సేవలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు నర్సీపట్నం ఐఎంఎ సెక్రటరీ డాక్టర్ మారుతికృష్ణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లును వ్యతిరేకిస్తూ 8న బంద్ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 9 నుంచి 15 వరకు శాంతియుత ఆందోళనలు చేపడతామని తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### న్యాయమూర్తుల సంఖ్య పెంపు హర్షణీయం

సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 31 నుంచి 34కు పెంచుతూ కేంద్రమంత్రి మండలి నిర్ణయం తీసుకోవటం ఆహ్వానించదగ్గది. ప్రధాన న్యాయమూర్తితో సహా ఇప్పుడు భారత అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తుల సంఖ్య 34కు చేరుకున్నది. సుప్రీంకోర్టులో కేసుల పరిష్కారం విషయంలో న్యాయమూర్తులపై ఉన్న పనిభారాన్ని తగ్గించేందుకు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గగోయ్ విజ్ఞప్తి మేరకు కేంద్రం న్యాయమూర్తుల సంఖ్యను ఈ మధ్యనే పెంచింది. గత నెల జూలై 11 నాటికి సుప్రీంకోర్టులో 59,331 కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. క్రమం గా పెండింగ్ కేసుల సంఖ్య పెరిగిపోతున్న తీరుతో ఆందోళన వ్యక్తంచేసిన గగోయ్, సత్వర న్యాయాన్ని అందించేందుకు న్యాయమూర్తుల సంఖ్యను పెంచటం పరిష్కారంగా భావించారు. పనిభారం దృష్ట్యా న్యాయమూర్తుల సంఖ్యను గతంలోనూ పెంచటం జరిగింది. 2009లో కూడా న్యాయమూర్తుల సంఖ్యను 26 నుంచి 31కి పెంచారు. అయినా నాటినుంచి అపరిష్కృ త కేసుల సంఖ్య తగ్గిన దాఖలాలు లేవు. మరింతగా పెండింగ్ కేసుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్న పరిస్థితి ఉన్నది. పెండింగ్ కేసుల సమస్య ఒక్క సుప్రీంకోర్టుకు సంబంధించిందే కాదు. దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల్లో పెండింగ్ కేసులు గుట్టల్లా పేరుకుపోయాయి. ఒకానొక అధ్యయ నం ప్రకారం దేశంలో వివిధ కోర్టుల్లో మూడు కోట్లకు పైచిలుకు పెండింగ్ కేసులున్నాయి. ప్రస్తు త సుప్రీం ప్రధాన న్యాయమూర్తి చెప్పినదాని ప్రకారమే దేశంలో 2కోట్ల 10 లక్షల క్రిమినల్ కేసులు అపరిష్కృతంగా ఉన్నాయి. కోటికి పైగా కేసుల్లో సమన్లే జారీ కాలేదు. 20 ఏండ్లుగా తేలని కేసులు రెండు లక్షలకు పైగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగానే కాదు, అతి విశిష్ట, నిష్పాక్షిక వ్యవస్థగా భారతీయ న్యాయవ్యవస్థకు కీర్తి ప్రతిష్ఠలున్నాయి. న్యాయం ఎంత గొప్పదైనా అది దేశంలోని అందరికీ సత్వరమే అందే పరిస్థితి లేనప్పుడు చట్టబద్ధ పాలన అర్థం లేనిదిగానే మిగులుతుంది. కాబట్టి న్యాయవ్యవస్థను వికేంద్రీకరణ చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. దేశంలోని నాలుగు ప్రధా న మెట్రో నగరాల్లో సుప్రీం బెంచీలను ఏర్పాటుచేస్తే ఢిల్లీ కేంద్రంగా సుప్రీంపై భారం తగ్గటమే గాక, ప్రజలకు చేరువగా న్యాయవ్యవస్థ చేరినట్లు ఉంటుందన్నది కొందరు న్యాయకోవిదుల అభిప్రాయం. 35 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసులు 51 వేలు. దిగువ, సబార్డినేట్ కోర్టుల్లో రెండు కోట్ల 70 లక్షలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పుడున్న వ్యవస్థ పనితీరుతో పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు మరో 350 ఏండ్లు పడుతుందని అంచనా. జడ్జీల సంఖ్యను పెంచ టం ద్వారానే పెండింగ్ కేసుల సమస్యకు పరిష్కారం ఉంటుందనుకోలేం. అయితే పెండింగ్ కేసుల పరిష్కారం కోసం గతంలోనూ అనేక మంది న్యాయమూర్తులు తమదైన పద్ధతిలో ప్రయత్నించారు. జస్టిస్ టీఎస్ఎస్ ఠాకూర్, జస్టి స్ సరోష్ హోనీ కపాడియా, జస్టిస్ ఆర్.ఎం. లోథా లాంటివారు న్యాయమూర్తులు ఎక్కువ పనిగంటలు పనిచేయటం మూలంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి మార్గం వేయాలని వాం ఛించారు. అత్యవసర సేవల సంస్థలు నీటి సరఫరా, విద్యుత్, వైద్యం లాంటి వ్యవస్థలు ఏవిధంగానైతే పనిచేస్తాయో ఆ విధంగానే న్యాయవ్యవస్థలు అత్యవసర వ్యవస్థలుగా పనిచేయాల ని దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మరోవైపు కోర్టులకు పనిదినాలు పెం చటానికి సెలవులను తగ్గించటానికి ప్రయత్నించారు. వేసవి, చలికాలం సెలవులతో పాటు పం డుగల పేరిట సెలవులు అన్ని కలిపి కూడా ఇతర దేశాలతో పోలిస్తే కనిష్ఠంగా ఉన్నాయని వారు తెలిపారు. ఏటా సుప్రీంకోర్టు 193 రోజులు, హై కోర్టులు 210, దిగువ న్యాయస్థానాలు 245 రోజులు పనిచేస్తున్నాయి. పనిదినాలు, పనిగంటలు పెం చటం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం అందించాలని వారు భావించారు. కానీ న్యాయవాద సంఘాలు, లా కమిషన్ కూడా సహకరించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థగానే కాదు, అతి విశిష్ట, నిష్పాక్షిక వ్యవస్థగా భారతీయ న్యాయవ్యవస్థకు కీర్తి ప్రతిష్ఠలున్నాయి. న్యాయం ఎంత గొప్పదైనా అది దేశంలోని అందరికీ సత్వరమే అందే పరిస్థితి లేనప్పుడు చట్టబద్ధ పాలన అర్థం లేనిదిగానే మిగులుతుంది. కాబట్టి న్యాయవ్యవస్థను వికేంద్రీకరణ చేయాల్సిన ఆవశ్యకత ఉన్నది. దేశంలోని నాలుగు ప్రధా న మెట్రో నగరాల్లో సుప్రీం బెంచీలను ఏర్పాటుచేస్తే ఢిల్లీ కేంద్రంగా సుప్రీంపై భారం తగ్గటమే గాక, ప్రజలకు చేరువగా న్యాయవ్యవస్థ చేరినట్లు ఉంటుందన్నది కొందరు న్యాయకోవిదుల అభిప్రాయం. రాజ్యాంగ ఆదేశిసూత్రాల్లోని 39(ఏ) అధికరణం-న్యాయం పొందటాన్ని అత్యం త ముఖ్యమైన మానవ హక్కుగా వ్యాఖ్యానిస్తున్నది. దురదృష్టవశాత్తూ ఢిల్లీ దాకా వెళ్లి న్యాయం కోసం పోరాడే ఆర్థిక స్థోమత ఉన్నవారికి ఇబ్బంది ఉండదు. కానీ సుదూర ప్రాంతాల్లో ఉండి ఆర్థిక, దూరభారాలు భరించలేని వారు ఇబ్బందులు పడుతున్నారు.

## విద్యాభివృద్ధికి దాతల సహకారం అవసరం



అచ్యుతాపురం : గ్రామీణ ప్రాంతాల లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతల సహకా రం అవసరమని ప్రధానో పాధ్యా యరాలు మారిశెట్టి కృష్ణకుమారి అన్నారు. బుధవారం మండలంలో హరిపాలెం ప్రాథమిక పాఠశాలలో (హెచ్ సి) విద్యార్థులకు స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఎన్ సతీష్ ఐ డి కార్డులు, బెల్టులు పంప ిణి చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల జోన్ -6 కన్వీనర్ వేమూరి రామరావు ,మారిశెట్టి వెంకటప్పారావు , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొ న్నారు.

## కొండగెడ్డ ఆక్రమణపై ఫిర్యాదు

కోటవురట్ల : పాత తంగేడులో ఉన్న కొండ గెడ్డలో అక్రమణలను తొలగించాలని మాజీ ఉప సర్పంచ్ చంటిరాజు తహశీల్దార్ రామారావుకు ఫిర్యాదు చేశారు. కొందరు రైతులు గెడ్డను ఆక్రమించారని, ఈ కారణంగా వర్షం నీరు ప్రవహిస్తే పొలాలు కోతకు గురవుతాయన్నారు. దాని పక్కనే మట్టి రహదారి ఉందని, అది కూడా ఆక్రమణలో ఉందన్నారు. పంచాయతీలో ఉన్న గ్రామ కంఠం ఆక్రమణలో ఉందని, దానిని స్వాదీనం చేసుకుంటే, పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలాలను స్వాదీనం చేసుకోవాలని కోరారు.



రాజధాని ఢిల్లీ పర్యటన లో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని పార్లమెంట్ గేట్ నెం- 1 దగ్గర స్వాగతం పలుకుతున్న కేంద్ర మాజీ మంత్రి డా. కిల్లి.కృపారాణి మరియు రాష్ట్ర పార్లమెంట్ సభ్యులు

## పర్యాటక అవార్డులకు ధరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం : ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ0ధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ 2018-2019 సంవత్సరానికి రాష్ట్ర వార్షిక రంగ విశిష్టత అవార్డులకు 40 రకాల కేటగిరీలలో ప్రతిభ కనబరిచిన వ్యక్తులు, సంస్థలు, సంబందిత పర్యాటక రంగాల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేయడ మైనది. దరఖాస్తు ఫారం మరియు మార్గ దర్శకాలకు ఆ0ధ్రప్రదేశ్ టూరిజం వెబ్ సైటు www.aptourism.gov.in . నుండి డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 31.08.2019 లోగా ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక .

ప్రాధికార సంస్థ, డోర్ నెం 55-7-2 నుండి 4, 5వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆటోనగర్, విజయవాడ చిరునామాకు పంపించాలని సూచించారు. వివరాలకు 9121144079,9121144076 నంబర్లకు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

# స్పోర్ట్స్ హబ్‌గా ఏపీ





**మొదటి పేజీ తరువాయి**

త్వరలోనే బాపు మ్యూజియం ఏర్పాటు చేస్తామన్నారు. పురాతన దేవాలయాలను టూరిజం సర్క్యూట్ పరిధిలోకి తెచ్చే అంశంపై అధ్యయనం చేయాలని సీఎస్ సూచించినట్లు తెలిపారు. పురాతన దేవాలయాలను దేవాదాయ, పర్యాటక శాఖల పరిధిలోకి తెచ్చి పీపీపీ పద్ధతిన అభివృద్ధి చేయాలని యోచిస్తున్నామన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్టణంలో శిల్పారామాలున్నాయని, కొత్తగా స్థలం కేటాయిస్తే త్వరలోనే విజయవాడ, అమరావతి, శ్రీకాకుళం, కడప, కర్నూలులో పీపీపీ పద్ధతిలో నూతనంగా శిల్పారామాలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని మంత్రి తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనూ, యూనివర్సిటీ సహకారంతోనూ రాష్ట్రంలో స్టేడియాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అవంతి శ్రీనివాస్ తెలిపారు. ఈ విషయమై సంబంధిత వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ లతో చర్చించి శాప్ ద్వారా వర్సిటీ విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ప్రస్తుతం అలహాబాద్ లో పీపీపీ పద్ధతిలో స్టేడియం కొనసాగుతుందన్నారు.మన రాష్ట్రంలో కూడా అదే విధంగా ఎవరైనా పీపీపీ పద్ధతిన ముందుకు వస్తే విజయవాడ, గుంటూరులో అంతర్జాతీయ స్టేడియం ఏర్పాటు చేయడానికి సిద్ధమన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ అథారిటీ భూములున్నాయని త్వరలోనే వాటిలో అంతర్జాతీయ స్టేడియాలను అభివృద్ధి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు.

అంతర్జాతీయ బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన అమలాపురం కుర్రాడు సాత్విక్ సాయిరాజ్ ను ముఖ్యమంత్రి సమక్షంలో సన్మాన కార్యక్రమం ద్వారా అభినందిస్తామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరి తరపున అతనికి అభినందనలు తెలియజేస్తామని మంత్రి తెలిపారు. అదే విధంగా ఇటీవలే పోలాండ్ దేశంలో వెటరన్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనేందుకు వెళ్లి అక్కడే మృతి చెందిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ జి.సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని, ఇప్పటికే ఈ విషయమై అధికారులతో మాట్లాడామని మంత్రి అన్నారు. ఆయన పార్థీవదేహాన్ని రాష్ట్రానికి తరలించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా క్రీడలను అభివృద్ధి చేస్తామని, క్రీడాకారులను ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే ఆ దిశగా స్పోర్ట్స్ క్యాలెండర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. సంవత్సరంలో ప్రతి నెల రాష్ట్రంలోని ఒక్కో జిల్లాలో క్రీడలు నిర్వహించి క్రీడాకారుల ప్రతిభ వెలికితీసి గెలుపొందిన వారికి అవార్డులు ఇచ్చి ప్రోత్సహించి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనేలా చేసి క్రీడలపై మక్కువ పెంచుతామన్నారు.

సాధారణంగా క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు దురదృష్టవశాత్తు గాయపడితే క్రీడలకు దూరం అవ్వాల్సి వస్తుందని మంత్రి తెలిపారు. ఇకపై అలాంటి ఘటనలు ఏవైనా జరిగితే క్రీడలనుంచి తప్పుకోకుండా, త్వరగా రిటైర్ మెంట్ ప్రకటించకుండా వారికి చికిత్స అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఇందుకు గానూ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో వైద్యం అందించి గాయపడిన క్రీడాకరులు త్వరగా కోలుకునేలా చేస్తామని, ఈ విధానం అమలు చేయాలని ఆలోచిస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా పోటీల్లో పాల్గొని వచ్చాక క్రీడాకారులకు విశ్రాంతి సరిగ్గా అందేలా కోచ్ లకు వాచ్ టైప్ లో టెక్నాలజీ జత చేస్తున్నామన్నారు. క్రీడలకు కేటాయించిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని, ఇప్పటికే ప్రతిపాదనలు పంపామని మంత్రి తెలిపారు. వచ్చే నెలలో విశాఖపట్టణంలో టూరిజమ్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ ను నిర్వహించనున్నామని త్వరలోనే తేదీలను ప్రకటిస్తామన్నారు.

మన రాష్ట్రంలో యూత్ పాలసీ ప్రకటించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని మంత్రి తెలిపారు. ప్రతి ఏటా ఒకసారిగానీ రెండుసార్లు గానీ యూత్ ఎక్స్ఛేంజ్ కి సంబంధించిన కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తద్వారా మనమంతా ఒకటేనన్న భావన రాష్ట్ర యువతలో ఉంటుందని తెలిపారు. భాష, సంస్కృతి, విశిష్ఠత వంటి అంశాలను రాబోయే తరాలకు అందించాలన్నదే యూత్ పాలసీ ఉద్దేశమని మంత్రి అన్నారు. విభిన్న సంస్కృతులు, జాతులు, భాషల సమ్మేళనమే మన దేశ గొప్పదమని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. రాబోయే రోజుల్లో సామాజికంగా, ఆర్థికంగా రాష్ట్రాన్ని బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రాన్ని క్రీడల హబ్ గా చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

పర్యాటకుల కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రా నికి వచ్చే పర్యాటకుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డా. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పురస్కార ప్రదానోత్సవం-2019 ఆహ్వానపత్రికను మంత్రి విడుదల చేశారు. ఆగస్ట్ 10వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రఖ్యాత కర్ణాటక సంగీత విధ్వంసురాలు బాంబే జయశ్రీకి మంగళంపల్లి బాలమురళీకృష్ణ-2019 అవార్డును ప్రదానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా జయశ్రీకి అవార్డు ప్రదానం చేస్తారని వెల్లడించారు.

ఈ బహుమతిలో భాగంగా ఆమెకు 10 లక్షల రూపాయల నగదు పురస్కారం అందజేస్తామన్నారు.. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేస్తూ, ఎమ్మెల్యే నమ్మకాన్ని నిలబెడతా

### గోవాడ పి.ఎ.సి.ఎస్ నూతన అధ్యక్షులు -మొల్లి అప్పలనాయుడు



చోడవరం-గోవాడ పి.ఏ.సి.ఎస్. అభివృద్ధికి తన వంతు కృషి చూస్తూ, చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ తనపైన ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని సంఘ నూతన అధ్యక్షులు మొల్లి అప్పలనాయుడు అన్నారు. పి.ఏ.సి.ఎస్‌ల పాలక వర్గం కాలపరిమితి ముగియడంతో గంధవరం గ్రామానికి చెందిన మొల్లి అప్పలనాయుడును సంఘ అధ్యక్షులుగాను, డైరెక్టర్లుగా గోవాడకు చెందిన బెహరా సత్యారావు, అడ్డూరు గ్రామానికి చెందిన శరగడం సిమ్మునాయుడును నామినేటెడ్‌గా ఎంపిక చేయగా, సంఘ సభ్యుల మధ్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించి ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వై.సి.పీ నాయకులు ఏడువాక సత్యారావు, వై.సి.పి మండల అధ్యక్షులు పల్లా నరసింగరావు, పార్టీ సీనియర్ నాయకులు అల్లం రామ అప్పారావు, మూడెడ్ల శంకర్‌రావు, మొల్లి ప్రసాద్,శరగడం రామకృష్ణ, సూరిశెట్టి నాగదుర్గ గోవింద ,దాడి వెంకట అప్పరావు, దాడి ఆదిబాబు, శరగడం నాగేశ్వరరావు, పైలా శ్రీరామమూర్తి, నడుపూరి దేముడు, మొల్లి నేస్తాలు,రామకృష్ణ, వంశీ కృష్ణ రమణయ్య, పల్లా ఈశ్వరరావు, పిల్లల నరసింగరావు,గోవాడ, అంభేరుపురం,

వెంకన్నపాలెం, గంధవరం, దుడ్డుపాలెం, బుచ్చియ్యపేట, అడ్డూరు గ్రామాలకు చెందిన పలువురు సభ్యులు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

## ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరు, లారీ సీజ్



చోడవరం : చోడవరం-మండలంలోని ముద్దుర్తి గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక లారీ, గోవాడ ప్రధాన రహదారిపై తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టరును బుధవారం పట్టుకున్నట్లు చోడవరం మహిళా ఎస్.ఐ, టి.దివ్య తెలిపారు. ఇసుక తరలింపుకు సంబంధించి వాహనదారుల వద్ద ఎలాంటి దృవీకరణ పత్రాలు లేకపోవడంతో వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. కాగా ఇటీవల ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తుండటంతో పోలీసులు ప్రత్యేక బృందాలచే గస్తీ నిర్వహిస్తుండటంతో అక్రమంగా తరలిస్తున్న ఇసుక వాహనాలు పెద్దఎత్తున పట్టుబడుతున్నాయి. దీంతో పోలీస్ స్టేషన్ సర్కిల్ గ్రౌండ్ ఇసుకతో పట్టుబడ్డ వాహనాలతో పూర్తిగా నిండి ఉంటుంది.

## బి.జె.పి నాయకురాలు సుష్మ స్వరాజ్‌కు చోడవరం నాయకులు ఘన నివాళి

చోడవరం-మాజీ కేంద్ర విదేశాంగ శాఖా మంత్రి సుష్మ స్వరాజ్ అకాల మృతి పట్ల చోడవరం పట్టణంలో బి.జె.పీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ బుధవారం ఆమెకు ఘన నివాళులర్పించారు. దేశానికి ఆమె చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో చోడవరం అసెంబ్లీ కన్వీనర్ గల్లా రాజేశ్వర్‌రావు, కో కన్వీనర్ యర్రంశెట్టి గోపి, దేవరపల్లి చంటి, భాష్కరరావు, పోతల శ్రీను, రావి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంగీత కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ



విశాఖపట్నం : కళాంజలి స రి గ మ ప బ్యానర్ పై ఆగస్టు 11 వ తేదీ మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న సినీ లలిత సంగీత విభావరి పోస్టర్ను విశాఖ కళాసంఘాల సమాఖ్య అధ్యక్షులు సన్ మూర్తి బుధవారం ఆవిష్కరించారు. మునగాల పుండరీకుమార్ గారి సమర్పణలో తీరెను కోరిక తీయతీయగా.. అనే పేరిట నిర్వహిస్తున్న సంగీత విభావరిలో ఘంటసాల, ఎస్పి బాలు, ఏ ఎం రాజా, మహ్మద్ రఫీ, కిశోరె కుమార్, జేసుదాసు తదితర ప్రముఖ గాయనీ గాయకులూ పాడిన గీతాలు ఆలపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త శ్రావణ్ షిప్పింగ్ అధినేత జి సాంబశివరావు, పోర్ట్ ట్రస్ట్ సెక్రటరీ సి హరిచంద్రన్, సోషల్ మీడియా చైర్మన్,కళా సంస్థల అధ్యక్షులు సన్ మూర్తి, , ఏ యూ గెస్ట్ ఫ్యాకల్టీ ఉషా చీరాల అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణలో మునగాల పుండరీకుమార్, సి హెచ్ వి సత్యనారాయణ, ప్రభాకర్, నెహ్రూ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

## ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

### అనంతగిరి తహశీల్దార్ వెంకట వరప్రసాద్



అనంతగిరి : అనంతగిరి మండలంలోని రేషన్‌కార్డుల్లో పేర్లు నమోదైన కుటుంబ సభ్యులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని అనంతగిరి తహసీల్దార్ వెంకట వరప్రసాద్ తెలిపారు. మండలంలో రేషన్ కార్డులు ఉన్నవారందరూ అయ్యా పరిధి డిపోల వద్దకు వెళ్లి ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలని ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలు పొందాలంటే ఈకేవైసీ తప్పనిసరిగా ఉండాలన్నారు.

## గ్రామ వాలంటీర్లు మెరుగైన సేవలు అందించాలి



సబ్బవరం : ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ వాలంటీర్ల మెరుగైన సేవలు అందించాలని ఆరిపాక పంచాయితీ వైసిపి నాయకులు మళ్ల కోటేశ్వరరావు, బి.మహలక్ష్మి నాయుడు, శరగడం రాము అన్నారు. మండలంలోని ఆరిపాక పంచాయితీలో 12 మంది వాలంటీర్లను నియమించారు. వారికి పంచాయితీ కార్యాలయంలో నియామక పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి నాయకులు మళ్ల కోటేశ్వరరావు, బి.మహలక్ష్మి నాయుడు, శరగడం రాము పాల్గొని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ వాలంటీర్‌కు 50 కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విడతల వారీగా నెరవేరుస్తారన్నారు. రానున్న కాలంలో మరిన్ని పథకాలు ప్రజలకు చేరవేర్చే దిశగా జగన్మోహన్‌రెడ్డి సన్నాహాలు చేస్తున్నారని అన్నారు. రాజన్న రాజ్యం ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శరగడం అప్పలనాయుడు, రాజు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆదిద్రావిడ యండి యానాం రాక

యానాం : పుదుచ్చేరి అదిద్రావిడ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రఘునాథన్ గురువారం యానాం రానున్నట్లు తెలిసింది. యానాం నియోజకవర్గంలోని ఎస్సీ గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోను తదితర పనులను పరిశీలించనున్నారు. 4రోజులు పర్యటనలో ఎస్సీ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులతో భేటీ కానున్నారు. ఎస్సీ గ్రామాలలో వున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని కోరితే వాటిని పరిశీలిస్తానన్నారు. అది ద్రావిడా శాఖ ద్వారా కోట్ల నిధులు కేటాయింపులు జరిగిన ఎస్సీ గ్రామంలో అభివృద్ధికి ఆ నిధులు ఖర్చు చేయడం లేదని విమ ర్శలు వస్తున్న నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాముఖ్యత సంతరిం చుకుంది. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆదేశాల మేరకే యానాం వస్తున్నట్లు తెలుస్తుంది. అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంను ఆయన పరిశీలిస్తారు. ఈయన వెంట అది.కారులు, బృందం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి పిసాపోలో సెలక్షన్స్ విశాఖపట్నంలో నిర్వహిస్తారు. ఆ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సెప్టెంబర్ 4,5,6 తేదీలలో పిసాపోలో జాతీయ పోటీలు అస్సాంలో నిర్వహిస్తున్న పోటీలకు వీరిని ఎంపిక చేస్తాము. పిసాపోలో జిల్లా సెక్రటరీ సిహెచ్.నాగేశ్వరరావు మాట్లాడుతూ స్కూలు విద్యార్థులు పిసాపోలో క్రీడకు శిక్షణ ఇస్తున్నందుకు చాలా సంతోషంగా వుందని, స్కూల్ స్థాయి నుంచి క్రీడలలో శిక్షణ ఇప్పిస్తే వాళ్ళు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు వెళ్ళడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయని అన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**- మూడునెలలకు ఒకసారి నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చు - ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, ఐ.విజయబాబు**



చోడవరంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

చోడవరం : చోడవరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన మెగా రక్తదాన శిభిరానికి విశేష స్పందన లభించింది.కళాశాల ఎన్ ఎస్.ఎస్ , వై.ఆర్.సి, ఆర్.ఆర్.సి, విభాగాలు స్థానిక విశ్వనాద్ టైపు ఇనిస్టిట్యూట్, పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు సౌజన్యంతో విశాఖపట్నం, ఏ.ఎస్.రాజా బ్లడ్ బ్యాంకు సహకారంతో రక్తదాన శిభిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్, ఐ.విజయ బాబు, స్థానిక ప్రముఖులు ఉప్పల పార్వతీ శం(శ్రీ హరి), ఉప్పల సూర్యనారాయణ పాల్గొని రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానంపై విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు విద్యార్థులకు అవ గాహన కల్పించారు. 18 నుంచి 60 ఏళ్ళు వయస్సు ఉండి ఆరోగ్యవంతంగా ఉన్న వారు ఎవరైనా రక్తదానం చేయవచ్చున్నారు. 3 నెలలకు ఒకసారి నిస్సందేహంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. స్వచ్ఛంధ రక్తదాన శిబిరంలో సుమారు 90 మంది వరకు యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ రాజా బ్లడ్ బ్యాంకు మేనేజరు రవి శంకర్, డాక్టర్ రాధారాణి, వైద్య సిబ్బంది, కళాశాల ఎన్ ఎస్.ఎస్, పి.వోలు, డాక్టర్ ఎస్.సత్య నారా యణ, బి.పద్మా, ఆడారి అర్జున్ అప్పారావు, కళాశాల అధ్యా పకులు, రామ కృష్ణ, మాల్యాద్రి, గోవిందరావు, రామలక్ష్మి, షబానా, పట్టణంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

యానాం : అతి పురాతన దేవాలయం వెంకన్న ఆలయ పునర్నిర్మాణానికి మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పుదుచ్చేరి న్యాయశాఖ ప్రభుత్వ న్యాయవాది మాల తెలిపినట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షులు కాపగంటి ఉమాశంకర్ తెలిపారు. 10కోట్లు వ్యయంతో విరాళాలతో వెంకన్న ఆలయ పునర్నిర్మాణానికి సన్నాహాలు చేపట్టి ఆలయంలో స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించామన్నారు. ఆలయ కూల్చివేత పనులు మే రెండోవారంలో చేపట్టగా వాటిని నిలిపివేయాలని మద్రాసు హైకోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చాయన్నారు. దీనిపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా మద్రాసు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినీత్ కొఠారి, జస్టిస్ సి.వి.కార్తీకయాన్‌ల ద్విసభ్య ధర్మాసనం ఆలయ పనుల నిలిపివేత కోరుతూ సుంకర కార్తీక్ బృందం దాఖలు చేసి అప్పీల్‌ను కొట్టివేసినట్లు తెలిపారు. దీంతో ఆలయం పునర్నిర్మాణానికి ఇక పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు.

## అదనపు డిజిను కలిసిన జిల్లా ఎస్పీ



విజయనగరం: జిల్లాకు విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ పోలీసు హౌసింగు కార్పొరేషన్ మేనేజింగు డైరెక్టరు మరియు అదనపు డైరెక్టరు జనరల్ పి.వి. సునీల్ కుమార్‌ను జిల్లా ఎస్పీ బి. రాజకుమారి బుధవారం జిల్లా గురించి పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పోలీసు కార్యాలయ నూతన భవన నిర్మాణం మరియు ఎస్పీ నివాస నూతన భవన నిర్మాణాలు చేపట్టాల్సిందిగా పోలీసు హౌసింగుకార్పొరేషన్ మేనేజింగు డైరెక్టరు అదనపు డిజి పి.వి. సునీల్ కుమార్‌ను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి, జిల్లా కేంద్రంలో పోలీసు కార్యాలయం, ఎస్పీ బంగ్లా నూతన నిర్మాణాలకు తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని అదనపు డిజి పి.వి. సునీల్ కుమార్ తెలిపారు.

**రేషన్‌కార్డు పడిపోయినది**

యానాం మెట్టకూరు గణపతినగర్‌కు చెందిన చింతాకుల అప్పారావు, S/o. వెంకన్న (లేటు)కు చెందిన రేషన్ కార్డు 002363 పడిపోయినది. జూలై 31వ తేదీన గణపతినగర్ నుండి యానాం వస్తుండగా మార్గమధ్యంలో విష్ణాలయం వీధిలో పడిపోయినది. ఇది ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుచున్నాము.

చింతాకుల అప్పారావు
S/o. వెంకన్న(లేటు)
డోర్ నెం. 1-1-118
గణపతినగర్
మెట్టకూరు
యానాం
సెల్ నెం : 9652230795

## అన్నవరంలో భారీ చోరీ

**తలుపులు, బీరువా పగలగొట్టి మూడు లక్షల నగదు, 2 కిలోల వెండి అపహరణ**
**పోలీసులు, క్లూస్ టీము దర్యాప్తు**



భోరీ జరిగిన ఇంటి వద్ద ఆధారాలు సేకరిస్తున్న పోలీసులు

చోడవరం : చోడవరం పంచాయతీ అన్నవరంలో బుధవారం మధ్యాహ్నా సమయంలో భోరీ జరిగింది. స్థానికంగా చేపల వ్యాపారం చేస్తున్న గుర్రై తాతారావు ఇంటిలో బీరువా తాళాలు పగలగొట్టి సుమారు లక్ష రూపాయల నగదు భోరీ చేయగా, అక్కడికి సమీపంలో నివాసం ఉంటున్న తల్లి కుమారులు సుగ్గ శారదా, సుగ్గ వసంత కుమార్ ఇంటిలో బీరువాలో దాచిన సుమారు రెండు లక్షల రూపాయల నగదు, రెండు కిలోల వెండి దుండగులు అపహరించినట్లు బాధితులు తెలిపారు. భోరీ విషయం తెలుసుకున్న చోడవరం ఎస్.ఐ డి.లక్ష్మీనారాయణ, మహిళా ఎస్.ఐ, టి.దివ్య, క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. విశాఖ నుంచి క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించి దర్యాప్తు వేగవంతం చేస్తున్నారు.

## విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని పెంపొందించాలి

శ్రీకాకుళం : విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని పెంపొందించి, వారిలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ ట్రేడ్ ఫెయిర్ ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ భరత్ కుమార్ తెలిపారు. గురజాడ విద్యాసంస్థల్లోని గాయత్రి కళాశాలలో కామర్స్, మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఒక్క రోజు ట్రేడ్ ఫెయిర్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవితాన్ని ఉపయోగకరంగా మలచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు పాల్గొన్నారు.

## చోడవరంలో నేడు ప్రైవేటు వైద్య సేవలు బంద్



చోడవరం : చోడవరం పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో నేడు వైద్యసేవలు బంద్ పాటిస్తున్నట్లు చోడవరం మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజాన అప్పల నాయుడు, బండారు సత్యనారాయణ మూర్తి బుధవారం పిలుపు నిచ్చారు. చోడవరంలో స్థానిక విలేఖరులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్.ఎం.సి బిల్లును నిరంకుశంగా ఆమోదింప చేసుకుందని, ఈ బిల్లు వలన అనేక రకాలుగా అనర్ధాలు ఉన్నా, ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.దీనికి నిరసనగా ఐ.ఎం.ఎ. రాష్ట్ర శాఖ నిర్ణయం మేరకు గురువారం ఉదయం 6 గంటల నుంచి, శుక్రవారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నామని, ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం ఎన్.ఎం.సి బిల్లుపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు రేబాక బంగారు కృష్ణ, సూరిశెట్టి రాజేష్, దేవరపల్లి రవి, బాపిరాజు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి

### - సిసిఎస్ సిఐ శోభన్‌బాబు



విజయనగరం : పట్టణ ప్రజలు దొంగతనాల నివారించేందుకు ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని వినియోగించుకోవాల్సిందిగా సిసిఎస్ ఇన్స్‌పెక్టరు శోభన్‌బాబు కోరారు. ప్రజలకు ఎల్.హెచ్.ఎం.ఎస్. వినియోగంపై చైతన్యం కల్పించేందుకు అవగాహన సదస్సును పట్టణంలో ఆర్కే డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ క్రైం స్టేషను ఇన్స్‌పెక్టరు శోభన్‌బాబు మాట్లాడుతూ దొంగతనాల నివారణకు పోలీసుశాఖ లాక్డ్ హౌస్ మేనేజ్‌మెంట్ సిస్టంను ప్రత్యేకంగా రూపొందించిందన్నారు. ఈ విధానం పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం వలన ఇల్లు విడిచిపెట్టి బయట ప్రాంతాలకువెళ్ళే ప్రజలు ఇండ్లలో దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ముందస్తు సమాచారాన్ని పోలీసుశాఖకు ఇవ్వడం వలన ఈ సేవలను పోలీసులు ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఏదైనా అవసరం, ప్రత్యేక పని మీద తమ ఇంటిని విడిచిపెట్టి వేళ్ళే ప్రజలు ముందుగా సంబంధిత పోలీసు స్టేషనుకు సమాచారం ఇచ్చినట్లుయితే, పోలీసు అధికారులు సదరు ఇంటిని సందర్శించి సిసి కెమేరాలను ఏర్పాటు చేసి, ఇండ్లపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తారన్నారు. ఇందుకుగాను, ఇంటి యజమాని తమ స్మార్ట్ ఫోనులో ఎల్.హెచ్.ఎం.ఎస్. యాప్‌ను డౌనులోడు చేసుకోవాలన్నారు. నిఘా కొరకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలతో ఈ యాప్‌ను అనుసంధానం చేయడం వలన దొంగతనంలను నివారించ వచ్చునన్నారు. ఎవరైనాఅపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాలలోకి ప్రవేసించిన వెంటనే పోలీసులకు సమాచారం చేరవేస్తుందని, దీనితో అప్రమత్తంఅయి పోలీసులు దొంగతనాలు జరగకుండా సులువుగా నియంత్రించవచ్చునని ఇన్స్‌పెక్టరు శోభన్‌బాబు ప్రజలకు మరియు ఆర్కే కళాశాల విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ సౌకర్యం గురించి విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తెలపాలని, ఇల్లు విడిచి పెట్టి వెళ్ళే సమయంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ప్రజలకు ఇన్స్‌పెక్టరు శోభన్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఎస్ఐలు సాగర్‌బాబు, ప్రశాంత్ కుమార్‌లు పాల్గొన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE Vth ADDITIONAL JUNIOR CIVIL JUDGE : VISAKHAPATNAM.**
**O.S.583/2019**

**Between :**
**State Bank of India, RACPC-II, Situated at NAD Kotha Road, Visakhapatnam, represented by its Manager.** **...Plaintiff**
**And:**
**K.Shyam Prasad** **...Defendant**

**Notice to Defendant**

**To)**
**Kasireddy Shyam Prasad S/o.Bapuji**
**D.No.31-34-112, Venkateswaramitta**
**Allipuram, Visakhapatnam.**

Take notice that the above named plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs.2,90,178/-(Rupees Two Lakhs Ninety Thousand One Hundred and Seventy Eight only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **11-09-2019 at 10.30 A.M.,** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

Visakhapatnam
Date:06-08-2019

**A.Prasada Rao**
**Advocate**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S.No.69/2019**

**Between:**
**Teki Lakshmi & others** **...Plaintiffs**
**And:**
**M/s. Om Sri Sai constructions rep by its managing partner Teki Jai Chandra Kumar and another** **...Defendants**

**PUBLIC NOTICE**

**To,**
**Defendants are:**
**1).M/s. Om Sri Sai constructions, rep by its managing partner Teki Jai Chandra Kumar, S/o. T.S.S.Prakasa Rao (late), Hindu, aged about 37 years, residing at D.No.9-35-6, Pitapuram Colony, Visakhapatnam-530003.**
**2).Abdul Khader Jeelani, S/o. Late Ahamed Mohiddeen, aged 46 years, residing at D.No.18-22-3, KGH Police quarters, Maharanipeta, Visakhapatnam.**

In the above matter step petition filed by the plaintiffs against defendants Nos.1 & 2. So, the Hon'ble Court ordered to issue notice in publication. Please take notice in the above matter and the same is posted for **26-08-2019** for your appearance before the II additional Senior Civil Judge at Visakhapatnam at **10:30 am.** so, both of you are directed to appear on that day and if it is failure, the matter will be called on and set ex-parte.

Visakhapatnam,
Dt: 08-08-2019

**K.P.Naidu**
**Advocate**
**Cell No:98486 33496**

**మహారాజశ్రీ విశాఖపట్నం 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**I.A. 405/2018 IN O.S.No.858/2018**

**Between:**
**Reddy Ramana** **...Petitioner**
**And**
**Pediredla Jaya Lakshmi & another** **...Respondents**
**R2)**
**Smt. Punyamanthula Kanaka Maha Lakshmi**
**W/o. Appa Rao, Hindu, aged 30 yrs,**
**D.No: 13-99, Relly Colony,**
**Sujatha nagar, Pendurthi (M)**
**Visakhapatnam Dist**

**NOTICE**

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా మీ మీద మరియు P.Jaya lakshmi గార్ల మీద Reddy Ramana గారు దావా మరియు I.A. వేసి వున్నారు. దావా మరియు I.A. Schedule భూమిని (ఆస్థిని) ఎవ్వరికి అమ్మకుండా వుండమని 'injunction' వేయడం జరిగినది. సదరు దావా **తేది:20-08-2019న** మీ హాజరు నిమిత్తం వాయిదా వున్నది. సదరు 'injunction' petition I.A. 405/2018 పై petition లో మీకు కోర్టు ద్వారా చాలాసార్లు Notice పంపించినప్పటికి మీరు అందుకోలేకపోవడం వలన ఈ ప్రకటన ద్వారా ఈ నోటీసు పంపించడమైనది. కావున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయ్యి మీ వాదనను తెలియ జేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంగా శ్రీ కోర్టు వారు Reddy Ramana గారికి order ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**By order**
**M.V.Parvateesam**
**Advocate & Notary**
**Bheemunipatnam-531 163**
**Cell No: 9849652677,229021**

Bheemunipatnam
Dt: 05/08/2019

**మహారాజశ్రీ విశాఖపట్నం 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.No.858/2018**

**Between:**
**Reddy Ramana** **...Plaintiff**
**And**
**Pediredla Jaya Lakshmi & another** **...Defendants**
**D2)**
**Smt. Punyamanthula Kanaka Maha Lakshmi**
**W/o. Appa Rao, Hindu, aged 30 yrs,**
**D.No: 13-99, Relly Colony,**
**Sujatha nagar, Pendurthi (M)**
**Visakhapatnam Dist**

**NOTICE**

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా మీ మీద మరియు P.Jaya lakshmi గార్ల మీద Reddy Ramana గారు Specific Performance దావా వేసి వున్నారు. దావా Schedule భూమిని మీరు గాని లేదా కోర్టు ద్వారా గాని రిజిష్టర్ చేయమని కోరుచూ దావా వేయగా, సదరు దావా **తేది: 20-08-2019న** మీ హాజరు నిమిత్తం వాయిదా వున్నది. మీకు కోర్టు ద్వారా చాలాసార్లు Notice పంపించినప్పటికి మీరు అందుకోలేకపోవడం వలన ఈ ప్రకటన ద్వారా ఈ నోటీసు పంపించడమైనది. కావున మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయ్యి మీ వాదనను తెలియ జేసుకోవలెను. లేనిచో మీ పరోక్షంగా శ్రీ కోర్టు వారు Reddy Ramana గారికి డిక్రీ ఇవ్వడం జరుగునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**By order**
**M.V.Parvateesam**
**Advocate & Notary**
**Bheemunipatnam-531 163**
**Cell No: 9849652677,229021**

Bheemunipatnam
Dt: 05/08/2019

# జమ్మూ కాశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను, 35ఏ అధికారాన్ని ఖండిస్తున్నాం

**సిపియం జిల్లా కమిటీ సభ్యులు గండి నాయనిబాబు**



సబ్బవరం : జమ్మూకాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ ప్రభుత్వ హోదానిస్తూ రాజ్యాంగంలో 370 ఆర్టికల్‌ను, 35ఏ అధికారాన్ని రద్దు చేయడంను వ్యతిరేకిస్తూ నేడు దేశ వ్యాప్తంగా వామపక్షాలు నిరసన ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సబ్బవరం మూడు రోడ్ల కూడలిలో బుధవారం ఉదయం సిపియం పార్టీ ఆధ్వర్యంలో మోడి డౌన్, డౌన్ అని నినాదాలు చేస్తూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గండి నాయనిబాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం 370 ఆర్టికల్‌ను, 35ఏ అధికారాన్ని రద్దు చేస్తూ రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చేసి లడక్ ప్రాంతాన్ని కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించింది. దీనిని వ్యతిరేకిస్తున్నాం డిమాండ్ చేసారు. కేంద్రం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. మన ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న టిడిపి, వైఎస్సార్ జనసేన పార్టీలు అవకావవాదంగా బిజెపి పార్టీకి మద్దతు ఇస్తుందని దీనిని సిపియం పార్టీ ఖండిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి యు.సత్యవతి, ఎమ్.గౌరీశ్వరరావు, చంటి, ముఠా కలాసులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే కోర్టు భవనాలు చిత్తడే!



విజయనగరం:(లీగల్): చినుకుపడితే జిల్లా కోర్టు భవన ఆవరణ భవనాలు చిత్తడిగా మారుతాయి. నిత్యం వచ్చే కక్షిదారులకు, న్యాయ వాదులకు ఆ బురదతో స్వాగతం పలుకుతాయి. పనులకు ఆటంకం కల్గిస్తూ చిరాకు తెప్పిస్తాయి. న్యాయశాఖ సిబ్బంది, అధికారులు ఆ వాన నీటిలో...ఆ బురద జారులో విధులకు హాజరుఅవుతూ బిక్కుబిక్కుమని విధులు నిర్వహిస్తుంటారు. భవనం మొదటి అంతస్థు నుంచి (శ్లాబు) వర్షం నీరు కారుతూ కార్యాలయ టేబుళ్ళ మీద హోరు కల్గిస్తాయి. పెచ్చులు పై నుంచి జారుతూ ఎవరిమీద ఎప్పుడుపడతాయో తెలియదు.

# ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు ఆగస్టు 26లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ఓపెన్ స్కూల్ జిల్లా కో- ఆర్డినేటర్ డి.వి.వి.ఎస్.దేవి**



చోడవరంలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్సు పోస్టరును ఆవిష్కరిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ డి.వి.వి.ఎస్.దేవి.

చోడవరం : ఓపెన్ స్కూల్ ద్వారా పదవతరగతి, ఇంటర్ పరీక్షలకు ధరఖాస్తు చేసుకునే వారు ఈ నెల (ఆగష్టు) 26వ తేదీ లోగా అపరాధ రుసుము లేకుండా ధరఖాస్తు చేసుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కో ఆర్డినేటర్ డి.వి.వి.ఎస్.దేవి అన్నారు. పట్టణం లోని స్థానిక విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఓపెన్ స్కూల్ పోస్టరును ఎం.ఈవో పి.అచ్చుతరావుతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువు మధ్యలో ఆపేసిన వారు, వివిధ కారణాలతో పాఠ శాలలు, కళాశాలలకు వెళ్ళలేని వారిని సంపూర్ణ అక్షరాశ్యులుగా, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఓపెన్ స్కూల్స్ పనిచేస్తున్నాయన్నారు. జిల్లాలో 77 అధ్యయన కేంద్రాలు ఉండగా గత ఏడాది 10వ తరగతికి 6,500 మంది, ఇంటర్ మీడియట్‌కు 4,300 మంది అడ్మిషిన్ తీసుకోవడం జరిగిందన్నారు.మహిళలు, ఎస్.సి, ఎస్.టి, మైనారిటీలకు ఫీజులో మినహా యింపు ఉంటుందన్నారు. పదవ తరగతికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని, అలాగే కనీస విద్యార్హత సర్టిఫికెట్ ఉండాలని, ఇవి లేని వారు స్థానిక ఎం.ఆర్.వో ధృవీకరించిన పుట్టిన తేదీ సర్టిఫికెట్ జతచేయాలని, అలాగే, ఇంటర్‌కు 15 ఏళ్ళు నిండి ఉండి 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్ ఉండాలన్నారు. సెప్టెంబరు 25 వరకు అపరాధ రుసుముతో ఫీజు చెల్లించే సౌలభ్యం ఉందన్నారు. చోడవరం మండలంలో లక్ష్మిపురం, గవరవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, చోడవరం బాలికోన్నత పాఠశాల, బి.ఆర్ ఆక్సుఫర్డు, గాయత్రి జూనియర్ కళాశాలలు అడ్మిషన్లుకు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి.శేషగిరిరావు, డి.బుచ్చియ్య పేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ఎన్.వి.ఎన్.మురళీ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను అమలుపరిచే బాధ్యత వాలంటీర్లదే : దొరబాబు



పెద్దాపురం : ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలను పటిష్ఠంగా అమలు చేసే భాద్యత వార్డు వాలంటీర్లదేనని సామర్లకోట పీఏసీఎస్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. బుధవారం స్థానిక సిటిజన్ వెల్ఫేర్ భవనం మరియు మహాత్మా గాంధీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు పెద్దాపురం పురపాలక సంఘం 28 వార్డులకు ఎంపిక కాబడిన 218 మంది వార్డు 'వాలంటీర్లకు శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన దొరబాబు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్. ఉద్యోగ నియామకాలు చేపట్టారని తెలిపారు. ప్రతీ వార్డు వాలంటీర్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. నవరత్నాల అమలుతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకోవాలని కోరారు.కులం, మతం, ప్రాంతం,రాజకీయాలకు అతీతంగా ప్రతీ వార్డు వాలంటీరు కృషి చేయాలన్నారు.పేద ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికీ రాదని,వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శేఖర్ మాట్లాడుతూ ప్రతీ వార్డు వాలంటీర్ క్రమశిక్షణతో,బాధ్యతగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల అమలుకు కృషి చేయాలని కోరారు. వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పై అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వార్డు వాలంటీర్లుగా ఎంపిక కాబడినవారికి సామర్లకోట సొసైటీ చైర్మన్ దవులూరి దొరబాబు, కమిషనర్ తో కలిసి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు,మహారాణి కళాశాల మాజీ చైర్మన్ కనకాల సుబ్రహ్మణ్యేశ్వర రావు,నెక్కంటి సాయి,ముప్పన వీర్రాజు, శానిటేషన్ - ఇన్స్పెక్టర్ డేవిడ్ రాజు,మాస్టర్ ట్రైనీలు బి.రమాదేవి,ఎల్. బాబురావు, బి.విజయలక్ష్మి, ఎస్.సూర్యనారాయణమ్మ, మాజీ కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, కాపుగంటి కామేశ్వరరావు, కొత్త వీరన్న, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఎంపిక కాబడిన వార్డు వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అధ్వానంగా రొంపల్లి పంచాయతీ రోడ్డు

**ఇబ్బంది పెడుతున్న గిరిజన ప్రజలు**





అనంతగిరి : అనంత గిరి మండలంలో అత్యంత మారుమూలలో ఉన్న రొంపల్లి పంచాయతీ నుంచి మండల కేంద్రము నకు రావా లంటే విజయనగరం జిల్లా దాటుకుని రావాల్సిందే రొంపల్లి పంచాయతీలో అడుగు పెట్టాలంటే భయానక వాతావరణం నెలకొంది. ప్రస్తుతం వర్షాలు పడడం వలన రొంపల్లి పంచాయతీ కు వెల్లే రహదారి అధ్వాన్నంగా తయారైంది ఆ పంచా యతీ ప్రజలు నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు విజయనగరం జిల్లా మెంటాడ మండలం గుర్ల తమ్మిరాజ పేట నుంచి రొంపల్లి పంచాయతీకు గతేడాది మెటల్ రోడ్డు మంజూరు అయింది కానీ ఆపనులు పూర్తి చేయక పోవడంతో ప్రస్తుత వర్షాలకు రహదారి బురద గా మారింది దీంతో రొంపల్లి పంచాయతీలోని సుమారు 15 గ్రామాలగిరిజన ప్రజలు ఈదారి నుంచే నడచి వస్తుంటారు దారిబాగు లేని కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు నిత్యావసర వస్తువులు మరియు వైద్యం కోసం వెల్లేవారు మెంటాడ వెళ్లాలని మండల కేంద్రము అనంతగిరి వెల్లాలంటే ఈ రహదారి లోనే గుర్రం గ్రామం చేరుకొని అక్కడ నుండి విజయనగరం జిల్లా దాటుకుని అనంతగిరి వెల్లవలసి ఉంటుంది, ఇటువంటి పరిస్థితుల్లో 10రోజుల నుంచి ముసురు (వర్షం) కురవడం వలన రహధారి మొత్తం బురదమయం కావ డంతో ద్విచక్ర వాహనాలు ఆటోలు రాక పోకలు లేక పోవడంతో గిరిజన ప్రజలు చాలా నానా అవస్తలు పడుతున్నామని ఇప్పటికైనా అధికారులు రోడ్డు పనులు సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని రొంపల్లి పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# తల్లిదండ్రుల మనోభావాలను పిల్లలపై రుద్దొద్దు



విశాఖపట్నం : తల్లిదండ్రులు వారి మనోభావాలను, వారి వ్యక్తిగత ఎదుగుదల, కార్యసాధన, వృత్తి నైపుణ్యాల్లో ఇతర రంగాల్లో వున్న ప్రతికూల ప్రభావం చూపేలా పిల్లలపై రుద్దొద్దని ప్రముఖ ప్రపంచ ఫిజీషియన్ అవార్డు గ్రహీత ఎల్.చంద్రశేఖర్ అన్నారు. ఇటీవల అమెరికాలోని న్యూయార్క్‌లోని ఫిజిషియన్‌గా సేవలందిస్తూ ప్రపంచస్థాయి వందమంది అత్యుత్తమ వైద్యుల్లో ఒకనిగా అంతర్జాతీయ అవార్డును అందుకున్నారు. అనంతరం బుధవారం నగర పర్యటనకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.గొండు శీతారాం, డా.బి.రమేష్‌బాబున నేతృత్వంలో బీచ్‌రోడ్డులోని ఓ ప్రముఖ హోటల్‌లో శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం ప్రపంచ అత్యుత్తమ వందమంది వైద్యులు అవార్డు గ్రహీత డా.ఎల్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో మిగతా దేశాలతో పాటు మన భారతదేశంలో జరుగుతున్న ఘటనలను పరిశీలిస్తే బాధకరమనిపి స్తోందన్నారు. తల్లిదండ్రులు ముందుగా పిల్లల మనసు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు బి.శకుంతల, జె.సత్యవతి, జె.వి.కుమార్, కె.ఎల్లయ్య, పి.శేఖర్, బి.ఎల్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనం

**పట్టించుకోని అధికారులు**



అనంతగిరి : మం డలం లోగల జాకరవలస ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల భవనం శిథిలావస్థలో చేరిన అధికారులు పట్టించుకోపోవడంతో భవనానికి ఎర్ర రిబ్బను, భవనం ముఖద్వారం వైపునుండి కట్టి భవన లోపలికి వెళ్లకుండా హెచ్చరికలు పాఠశాల యాజమాన్య నిషేధించారు. అయితే భవనం శిథిలానికి చేరినట్టు ప్రమాదకరంగా ఉన్నట్టు గతంలో ఎంపిడిఓ కుమార్ గ్రామ సందర్శన నిమిత్తం వచ్చినప్పుడు గ్రామస్థులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాలు భవన పరిస్థితి గురించి వివరించినప్పుడు పరిష్కారానికి కృషిచేస్తానని మాటా యిచ్చారు కానీ ఇప్పటికీ పరి ష్కారం కాకపోవడంతో విద్యార్థులు అడుకొనే సమయంలో నేలమట్టం అయితే ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. భవనము శిథిలానికి చేరటం వలన ఉన్న భవనం లో 1నుండి5వ తరగతి వరకు మొత్తం 40మంది కి తరగతి నిర్వహించడం ఇబ్బంది అవుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. పాఠశాల భవనం మంజూరు చేసి నాణ్యమైన విద్య అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# 17న జెఎన్‌టియుకె స్నాతకోత్సవం

కాకినాడ : జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయ 7వ స్నాతకోత్సవాన్ని ఈనెల 17న నిర్వహించుటకు రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వ విద్యాలయ కులపతిబిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలిపినట్లు ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు తెలిపారు.ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బిహెచ్ఇఎల్) మాజీ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) బి.ప్రసాదరావు హాజరవుతారని, ఈసందర్భంగా ఆయనకు జెఎన్‌టియుకె గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయనున్నా మన్నారు. స్నాతకోత్సవంలో పిహెచ్‌డి, ఎంటెక్, ఎం.ఫార్మశీ, ఎంసిఎ, ఎంబిఎ, బీటెక్, బీ ఫార్మశీ, బిబిఎ మరియు ఇతర కోర్సుల విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేస్తారని రిజిస్ట్రార్ అండ్ పి.ఆర్.ఓ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు.

# తల్లిపాల వారోత్సవాలు ముగింపు



తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : గత వారం రోజులుగా నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. ముగింపు వారోత్సవాల సందర్భంగా నర్సీపట్నం సిడిపిఒ జివి.రమణి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సీనియర్ అసిస్టెంట్‌లు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గోస్తనీ నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
సీపీఎం నాయకులు, కె.సింగులు

## శెట్టి బలిజ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం యాతా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి : పిల్లి నూకరాజు




విశాఖపట్నం : శెట్టి బలిజ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం యాతా కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, ఉత్తరాంధ్రలో అణగారిన అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన ప్రజలకు చెందిన స్థలాలు, భూములను దాడులు చేస్తూ ఆస్తు లను కబ్జా చేస్తున్న వారిని పార్టీలకతీతంగా వెంటనే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులుపిల్లి నూకరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఉత్తరాంధ్ర యాత శెట్టి బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని శెట్టి బలిజలు, యాత కులస్తులు 10 లక్షలు మంది జనాభా ఉన్నారని వీరి సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే యాత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉత్తరాంధ్ర యాత శెట్టిబలిజ సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఉత్తరాంధ్రలో పదిలక్షల మంది శెట్టి బలిజలు జీవనం సాగిస్తున్నారని అయితే గత తెలుగుదేశం ప్రభుత్వం తమ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బి.సి.లకు యాబై శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడం ఒక శుభ పరిణామమని తెలియజేశారు.

ఈ నేపథ్యంలో శెట్టి బలిజ కులాలను యాతలుగా గుర్తించి, బిసిఎ గ్రూప్ లో చేర్చాలని కోరారు. రాబోయే మున్సి పల్ ఎన్ని కల్లో మేయర్ అభ్యర్థిగా బిసి కులానికి చెందిన వైకాపా నాయకుడు వంశీ కృష్ణను నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రాజు గౌడ్, దేవుడు, లక్ష్మణ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లు శిక్షణా తరగతులును పరిశీలించిన వైసిపి శ్రేణులు



పరవాడ: పరవాడమండలములో జరగచున్న వాలంటీర్లు శిక్షణా తరగతలును బుధవారము వైసిపిరాష్టసిఇసి సభ్యులుపైల శ్రీనువాసురావు, మండలపార్టిప్రెసిడెంట్ సిరపురపు అప్పల నాయుడు , బారతఅహరభద్రత మాజీసలహ మండలి సభ్యులు పైలసన్యాశిరాజు, వైసిపిజిల్లా ప్రదానకార్య దర్శిచుక్క రామునాయుడు తథితర్లు పరిశీలించారు.

అనంతరము వైసిపి శ్రేణులు మాట్లడుతూప్రభుత్వము నుండి అందే నంక్షేమవధకాలుఅన్నిఅర్హ్వలుఅందరికీ కుల,మత,వర్గ,లింగ,విచిక్షీతలేకుండా,రాజకీయాలుకుఅతీతింగాప్రజలు అందరికీ అందజేసే బాద్యత గ్రామవాలంటీర్లుదే అని అన్నారు. ఈకార్యక్రమంలో చల్లా కనకారావు తథితర్లు పోల్గోన్నారు.

# ఉజ్వల అధ్యాయం ముగిసింది



( మొదటి పేజీ తరువాయి )

శాల్యూట్ చేశారు. ఆ సమయంలో వారు తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు.

**కంటతడి పెట్టిన మోదీ**

కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ పార్థివదేహానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాళులర్పించారు. బుధవారం సుష్మ నివాసానికి చేరుకుని ఆమె భౌతికకాయానికి అంజలి ఘటించారు. ఆమె భర్త కౌశల్ స్వరాజ్, కుమార్తెను ఓదార్చారు. ఆ సందర్భంలో మోదీ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. సుష్మ భర్తను పరామర్శిస్తుండగా ఆయన కళ్లు చెమర్చాయి. ఉబికి వస్తున్న బాధను అదిమిపడుతూ గంభీరంగా ఉండేందుకు ప్రయత్నించినా, ఆయన కంటి వెంట నీరు ఆగలేదు.

**ఆడ్వానీ భావోద్వేగం..**

భాజపా అగ్రనేత ఎల్కే ఆడ్వాణీ కుటుంబం కూడా సుష్మాస్వరాజ్‌కు నివాళులర్పించింది. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. సుష్మ కుమార్తె బన్సూరిని ఓదార్చుతూ ఆడ్వాణీ కుమార్తె ప్రతిభ కన్నీటిపర్యంతమయ్యారు.



**కడసారి వీడ్కోలు పలుకుతున్న నేతలు**

లోధి శ్మశాన వాటికలో సుష్మా భౌతిక కాయానికి పలువురు నేతలు తుది వీడ్కోలు పలికారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, భాజపా అగ్రనేత ఆడ్వాణీ, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా తదితరులు సుష్మా పార్థివ దేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి అంజలి ఘటించారు.

**భద్రతా దళాల గౌరవ వందనం, ముగిసిన అంత్యక్రియలు**

సుష్మాస్వరాజ్ అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీ రాష్ట్ర పోలీసు బలగాల గౌరవ వందనం అనంతరం అంతిమ సంస్కారాలను పూర్తి చేశారు.

**అంతిమ సంస్కారాలు నిర్వహించిన కుమార్తె**

సుష్మాస్వరాజ్ అంతిమ సంస్కారాలను ఆమె కుమార్తె బన్సూరీ నిర్వహించారు. లోధి రోడ్డులోని శ్మశాన వాటికలో సుష్మా భౌతిక కాయం వద్ద ఆమె భర్త స్వరాజ్ కౌశల్, కుమార్తె



బన్సూరీ అంజలి ఘటించారు.

**భారీగా తరలివచ్చిన ప్రముఖులు, అభిమానులు**

కేంద్ర మాజీ మంత్రి, భాజపా సీనియర్ నేత సుష్మాస్వరాజ్ అంతిమయాత్ర లోధి



రోడ్డులోని శ్మశాన వాటికకు చేరుకోగానే కాసేపట్లో ఆమె అంతిమ సంస్కారాలు జరగనున్నాయన్న విషయం తెలుసుకున్న అభిమానులు సుష్మాకు కడసారి వీడ్కోలు పలికేందుకు శ్మశాన వాటిక వద్దకు చేరుకున్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, భాజపా అగ్రనేత ఆడ్వాణీ సహా ఇతర పార్టీల నేతలు అక్కడికి చేరుకున్నారు

**నివాళులర్పించిన యోగీ ఆదిత్యనాథ్**

కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ భౌతికకాయానికి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

**సుష్మా స్వరాజ్‌కు రాజ్యసభ ఘన నివాళి**

కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ మృతిపట్ల రాజ్యసభ సంతాపం ప్రకటించింది. బుధవారం ఉదయం సభ ప్రారంభంకాగానే సుష్మా మృతిపట్ల రెండు నిమిషాల పాటు సభ్యులు మౌనం పాటించారు. 'సుష్మా స్వరాజ్ ఆకస్మికంగా మరణించడం బాధాకరం. ఆమె మరణం తనతో పాటు దేశ రాజకీయాల్లో తీరని లోటు. ఉత్తమ పార్లమెంటేరియన్, సమర్థవంతమైన పరిపాలకురాలు, ప్రజావాణిని గట్టిగా వినిపించే నేత సుష్మా' అని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు కొనియాడారు.



## సుష్మాకు ఘన నివాళి



విశాఖపట్నం : బుధవారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి మరియు బీజేపీ సీనియర్ నాయకురాలు సుష్మా స్వరాజ్ సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ పి.వి. చలపతిరావు , రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథ రాజు , రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీవీ నారాయణరావు, నరేంద్ర ప్రకాష్ , నగర ప్రధాన కార్యదర్శులు వీ రవీంద్ర రెడ్డి , కేశవకాంత్, జీ దామోదర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ సుష్మా స్వరాజ్ అతి పిన్నవయసులోనే రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా, ఢిల్లీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా వివిధ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని కొనియాడారు. లోక్ సభ కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారం, టెలి కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు, కేంద్ర విదేశాంగ మంత్రిగా విదేశాలలోని భారతీయులకు ఆమె అందించిన సహాయ సహకారాలు భారతదేశ చరిత్రలో ఆమెకు తిరుగు లేని స్థానాన్ని సంపాదించి పెట్టాయని ఆయన అన్నారు. బళ్లారిలో సోనియా గాంధీకి గట్టి పోటీ ఇవ్వటం, బీజేపీ పార్టీ అధికార ప్రతినిధిగా పార్టీ విధానాలను, సిద్ధాంతాలను ప్రజలలోకి సమర్ధవంతంగా తీసుకువెళ్లడం పార్టీ పట్ల ఆవిడ నిబద్ధతకు ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు. సుష్మా స్వరాజ్ చిత్ర పటానికి పూలమాలలు, పూలతో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆమెకు ఘన నివాళులు అర్పించారు.

## నాగావళి, వంశధారకు పోటెత్తిన వరద నీరు



విజయనగరం/ శ్రీకాకుళం: ఒడిశాతో పాటు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కురుస్తున్న వర్షాలకు నాగావళి, వంశధార నదులకు వరద నీటి ప్రవాహం పోటెత్తింది. దీంతో తోటపల్లి, గొట్టా బ్యారేజీ వద్ద వరద నీటి ఉధృతి అంతకంతకూ పెరుగుతోంది. నాగావళి వరద ప్రవాహం వల్ల విజయనగరం జిల్లాలోని తోటపల్లి ప్రాజెక్టుకు వరదనీరు భారీగా చేరుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 23,800 క్యూసెక్కుల నీరు వస్తుండగా.. ప్రాజెక్ట్ నుంచి 17,101 క్యూసెక్కుల నీటిని అధికారులు కిందికి విడుదల చేస్తున్నారు. నాగావళి నదికి పెరుగుతున్న వరద నీటి ఉధృతి దృష్ట్యా.. అధికారులు అప్రమత్తమయ్యారు. రాష్ట్ర విపత్తుశాఖ ఆదేశాల మేరకు ప్రభావిత మండలాల అధికారులు నదీ పరివాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

అటు శ్రీకాకుళం జిల్లా హిరమండలంలోని గొట్టా బ్యారేజీకి సైతం భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లక్ష క్యూసెక్కుల వరకు వరద నీరు చేరేందుకు అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ నివాస్ సూచించారు. ప్రజలెవరూ నదిని దాటే ప్రయత్నం చేయొద్దని, మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లదొద్దని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## పొగాకు బోర్డు ఛైర్మన్‌గా రఘునాథ్‌బాబు



గుంటూరు జిల్లా పరిషత్: గుంటూరులోని పొగాకు బోర్డు ఛైర్మన్‌గా యడ్లపాటి రఘునాథ్‌బాబు బుధవారం బోర్డు కార్యాలయంలో దస్త్రాలపై సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భాజపా అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ, మాజీ ఎంపీలు డాక్టర్ ఎలమంచిలి శివాజీ, కంబంపాటి హరిబాబు, ఎమ్మెల్యేలు మేరుగ నాగార్జున, బాలవీరాంజనేయులు, భాజపా నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలందించి అభినందనలు తెలిపారు. అనంతరం రఘునాథ్‌బాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తనపై నమ్మకంతో అప్పచెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.








భామిని మండలం వంశధార తీర్రపాంతాలైన సింగిడి, కొసలి, కేసరి, ముంపునకు గురైన ప్రాంతాలను రాష్ట్ర రహదారులు మరియు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, స్థానిక శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి , జిల్లా కలెక్టర్ జె.నివాస్, ఐటీడీఏ పీఓ సియం సాయికాంత్ వర్మ మరియు సహాయ కలెక్టర్ ఎ. భార్గవ్ తేజ సందర్శించారు.

## వడ్డీరేట్లు తగ్గాయ్..!

### రేపోరేటుకు కోతవేసిన ఆర్‌బీఐ

న్యూదిల్లీ: ఆర్‌బీఐ వరుసగా నాలుగో సారి కూడా రెపో రేటును తగ్గించింది. ఈ సారి 35 బేసిస్ పాయింట్ల మేరకు కోత విధించింది. నేడు ద్రవ్య పరపతి విధాన సమీక్ష వివరాలను ఆర్‌బీఐ వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడో పరపతి సమీక్ష సమావేశం ఇది. స్వల్పకాల రుణ వడ్డీరేటు దీంతో 5.40శాతానికి చేరింది. దీంతో రివర్స్ రెపో రేటు 5.15 వద్దకు చేరింది. 2020 జీడీపీ వృద్ధి రేటును 7శాతం నుంచి 6.9శాతానికి తగ్గించింది. ఆర్థిక వ్యవస్థలో ఉత్సాహం నింపేందుకు ప్రస్తుత వడ్డీరేట్ల తగ్గింపు ఉపకరిస్తుందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. బ్యాంకులకు నగదు కొరత ఏర్పడినప్పుడు రిజర్వు బ్యాంక్ అప్పురూపంలో ఇచ్చే మొత్తంపై వడ్డీరేటు రెపో రేటు అంటారు. ఆర్థిక వ్యవస్థ కుదురుకోవడానికి వడ్డీరేట్ల తగ్గింపు చాలా కీలకం. అని బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్ లించ్ ఆర్థిక వేత్త ఇంద్రాణి సేన్ గుప్తా పేర్కొన్నారు. వాహన విక్రయాలు మందగించడం, మౌలిక రంగ వృద్ధి దిగజారడం, నేపథ్యంలో ఆర్‌బీఐ రేట్ల కోతకు మొగ్గు చూపింది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com